www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 175 | సోమవారం | 21, ఏప్రిల్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

# ఉప ఎన్నికలొస్తున్నాయ్..!

- ఈ ఏడాదే జరగనున్న పోరు
- పార్టీ శ్రేణులంతా సిద్ధంగా ఉండాలి
- ఓటర్లు కాంగ్రెస్‌ను గెలిపించి తినే అన్నంలో మన్ను పోసుకున్నారు
- సిఎం మాటలన్నీ బోగస్
- కెసిఆర్ గెలుపు చారిత్రక అవసరం : కెటిఆర్



హైదరాబాద్, ఏప్రిల్ 20 (వార్త వేదిక సూర్య): రాష్ట్రంలో ఈ ఏడాదిలోనే ఉప ఎన్నికలు వస్తాయని, అందరూ సిద్ధంగా ఉండాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపునిచ్చారు. చేవెళ్ల, రాజేంద్రనగర్ నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు ఖాయం అని పేర్కొన్నారు. త్వరలో జరిగే రాజేంద్రనగర్ ఉప ఎన్నికల్లో పటోళ్ల కార్తీక్ రెడ్డి గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో సోమవారం రాజేంద్రనగర్ బిఆర్ఎస్ ఇంచార్జ్ పటోళ్ల కార్తీక్ రెడ్డి అధ్యక్షతన అత్తాపూర్ డివిజన్ నుండి శ్రీరామ్ రెడ్డి, పలు పార్టీల నేతలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారందరికి కెటిఆర్ గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నేత పటోళ్ల కార్తీక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో మనం గెలవడం మన కోసం కాదు అని, తెలంగాణ సమాజానికి మళ్లీ కెసిఆర్‌ను సిఎం చేసుకోవడం చారిత్రక అవసరం అని పేర్కొన్నారు. రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని పూడ్చుకోవాల్సిన బాధ్యత తెలంగాణ సమాజంపై ఉంద వ్యాఖ్యానించారు. పదేండ్ల పాటు సంక్షేమాన్ని, అభివృద్ధిని జోడెద్దుల్లాగా కెసిఆర్ పరుగులు పెట్టించారని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓడిపోవడంతో పార్టీకి జరిగిన నష్టం కంటే తెలంగాణ సమాజానికి ఎక్కువ నష్టం జరిగిందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో, తెలంగాణలో ఎన్‌టిఆర్ పెట్టిన టిడిపి, కెసిఆర్ స్థాపించిన బిఆర్ఎస్ పార్టీలు మాత్రమే తెలుగు రాష్ట్రాల్లో నిలబడ్డాయని చెప్పారు. మతం పిచ్చి లేపుడు తప్ప బిజెపి చేసింది ఏం లేదని, బడే భాయ్ మోదీ నాయకత్వంలో దేశం%ౌ% చోటే భాయ్ రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం వెనక్కిపోతుందని విమర్శించారు. మోదీ తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వలేదు అని, ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హెూదా మోదీ ఇవ్వలేదని పేర్కొన్నారు.

### కాంగ్రెస్ మాయమాటలకు వివిధ వర్గాల ప్రజలు మోసపోయారు

కాంగ్రెస్ చెప్పిన మాయమాటలకు రాష్ట్రంలో ఆడబిడ్డలు, రైతులు,వృద్ధులు మోసపోయారని కెటిఆర్ అన్నారు. అశోక్ నగర్ వచ్చి రాహుల్ గాంధీ ఫోజులు కొట్టి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామంటే యువత మోసపోయిందని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కను ఎవరూ నమ్మడం లేదని ఖర్గే,రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ, సిద్ధ రామయ్య, సోనియాగాంధీని పిలిచి హామీలు ఇప్పించారని విమర్శించారు. కాంగ్రెస్‌ను గెలిపించి తినే పళ్లెంలో మన్ను పోసుకున్నామన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి మాటలన్నీ బోగస్ అని, 6 గ్యారంటీల్లో ఒక్కటి కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. బస్సుల్లో ఆడవాళ్లు కొట్టుకునే పరిస్థితి వచ్చిందని చెప్పారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పూర్తిగా క్షీణించిందని పేర్కొన్నారు.

ఎఫ్‌టిఎల్ పరిధిలో నిర్మాణాలు ఉన్న కాంగ్రెస్ నేతలను హైడ్రా ముట్టుకోలేదని ఆరోపించారు. కానీ హైడ్రా పేరుతో పేదల ఇండ్లు మాత్రం కూల్చుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి సిఎం కాగానే ఎయిర్ పోర్టుకు మెట్రోను రద్దు చేశారని మండిపడ్డారు. తన భూములు ఉన్నాయని రేవంత్ రెడ్డి ఎయిర్ పోర్ట్ మెట్రో రద్దు చేశారు అంట అని పేర్కొన్నారు. రాజేంద్ర నగర్‌లో తనకు భూములు ఉన్నాయని కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారని, తనకు ఎక్కడ భూములు ఉన్నాయో వారు చూపించాలని అడిగారు. ఇచ్చిన హామీలకు పైసలు లేవంట,కానీ మూసీకి మాత్రం లక్ష కోట్లు ఖర్చు చేస్తారటా అని మండిపడ్డారు. ఫార్మా సిటీ రద్దు అన్నారు.. ఇప్పుడు ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ అంటున్నారు.. మూసీకి లక్షన్నర కోట్లు ఖర్చు పెడతానని రేవంత్ రెడ్డి అంటున్నారని విమర్శించారు. ఫిబ్రవరి

మిగతా 2లో..

## ధాన్యం కొనుగోళ్లు

# ఇక చకచకా..

- ఈ ఏడాది అదనంగా మరో 1,151 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- 8,329కు చేరిన కేంద్రాల సంఖ్య
- రాష్ట్రంలో రికార్డు స్థాయిలో127 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి
- 70.13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణే లక్ష్యంగా ఏర్పాట్లు



హైదరాబాద్, ఏప్రిల్ 20 (వార్త వేదిక సూర్య): ఈ ఏడాది రికార్డుస్థాయిలో వరి ధాన్యం దిగుబడి అత్యధికంగా 127 లక్షల మెట్రిక్ టన్నుల మేరకు ఉండడంతో కొనుగోలు కేంద్రాలపై ప్రభుత్వం ప్రధానంగా దృష్టి కేంద్రీకరించింది. గతేడాది 7,178 కేంద్రా లు పనిచేయగా, రైతుల సౌలభ్యం కోసం, అకాల వర్షాల నుంచి రైతులకు ఉపశమనం కలిగించేందుకు ఈ ఏడాది 1,151 అదనంగా కేంద్రాలు ఏ ర్పాటుచేసి మొత్తం 8,329 ధాన్యం కొనుగోలు కేంద్రాలను నెలకొల్పింది. ఇప్పటికే దాదాపుగా అ న్నిజిల్లాల్లోఅవి క్రియా శీలకంగాపనిచేస్తున్నా యి. అయితే కొన్ని ప్రాంతాల్లో ఇంకా వరి కోతలు రా వాల్సి ఉండడంతో అక్కడా తాత్కాలికంగా కొ న్నింటిని మాత్రమే ఏర్పాటుచేసింది. వాస్తవానికి 127.50 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనాలు ఉండగా, వాటిలో 70.13లక్షల మెట్రిక్ ట న్నుల ధాన్యం కొనుగోలుకు పౌరసరఫరాల శాఖ స్పెషల్ కమిషన్ డి.ఎస్. చౌహాన్ ఏర్పాట్లు చేశారు. గ్రామీణప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు అంశం రైతులకు సెంటి మెంట్ అంశం కావడంతో అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కావాల్సిన మౌలిక సదుపాయాలను కల్పించాలని కల ెక్టర్లకు సూచించారు. తరచుగా సివిల్ సప్లై స్పెషల్ కమిషనర్ జిల్లా కలెక్టర్లతో మాట్లా డుతూ ధాన్యం కొనుగోలులో ఎక్కడా కూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు.

### 11 జిల్లాల్లో వంద శాతం కేంద్రాలు

రాష్ట్రంలోని 32 జిల్లాల్లో పదకొండు జిల్లాల్లో నూ టికి నూరు శాతం కొనుగోలు కేంద్రాలు పనిచేస్తుండడం గమనార్హం. అవి ఆదిలాబాద్, కామారెడ్డి, ఖమ్మం, మహబూబా బాద్, మేడ్చెల్

మిగతా 2లో..



# హైదరాబాద్‌లో ఎకో టౌన్

- జపాన్‌లోని కిటాక్యుషు మాదిరిగా భాగ్యనగరం
- భవిష్యత్తు తరాలకు ఆహ్లాదకరమైన వాతావరణం
- పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం: రేవంత్
- కిటాక్యుషు నగరాన్ని సందర్శించిన ముఖ్యమంత్రి
- జపాన్ సంస్థలతో తెలంగాణ సర్కారు ఒప్పందం
- హైదరాబాద్‌లో జపనీస్ పాఠశాల ఏర్పాటు యోచన

హైదరాబాద్, ఏప్రిల్ 20 (వార్త వేదిక సూర్య): హైదరాబాద్‌లో ఎకో టౌన్ అభివృద్ధి చేయడం ద్వారా భవిష్యత్తు తరాలకు ఆహ్లాదకరమైన, పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించగలమనే విశ్వాసాన్ని సీఎం రేవంత్‌రెడ్డి వ్యక్తం చేశారు. సుస్థిరత ఇకపై ఐచ్ఛికం కాదని, అవసరమని అన్నారు. ఉపాధి కల్పన, అభివృద్ధి, సంపద సృష్టితోపాటు పర్యావరణ పరిరక్షణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జపాన్ పర్యటనలో భాగంగా సీఎం నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం ఆదివారం పర్యావరణహిత కిటాక్యుషు నగరాన్ని సందర్శించింది. హైదరాబాద్‌లో ఎకో టౌన్ ఏర్పాటుకు జపాన్‌కు చెందిన ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. ఇందులో భాగంగా పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల నిర్వహణ, రీసైక్లింగ్ రంగాల్లో భాగస్వామ్యం పంచుకోనుంది. కాగా, కిటాక్యుషు నగర మేయర్ కజుహిసా టేకుచితో సీఎం రేవంత్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతోపాటు అధికారులు భేటీ అయ్యారు. పర్యావరణ అనుకూల సాంకేతికతలు,

మిగతా 2లో..




# బిసి రిజర్వేషన్ బిల్లుపై కేంద్రం తక్షణమే స్పందించాలి

- బత్తుల సిద్దేశ్వర్‌కు ప్రాణ హాని జరిగితే కేంద్రమే బాధ్యత వహించాలి
- బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్



హైదరాబాద్, ఏప్రిల్ 20 (వార్త వేదిక సూర్య): బిసిలకు విద్యా, ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్‌లను 42 శాతానికి పెంచుతూ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్లో చేర్చి బిసి రిజర్వేషన్ల కు రాజ్యాంగ భద్రత కల్పించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. ఇదే ప్రధాన డిమాండ్ తో బిసి హిందూ మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్ గత 20 రోజులుగా ఢిల్లీలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారని, తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఆయనతో చర్చించి దీక్షను విరమింప చేయాలని జాజుల కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో ఆమోదించిన బిల్లును, రాష్ట్ర గవర్నర్ కూడా ఆమోదించి రాష్ట్రపతికి పంపించి వారం రోజులు గడుస్తోందని ఈ బిల్లుపై ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమని ఆయనన్నారు.

రాష్ట్ర అసెంబ్లీలో చేసిన బిల్లుకు రాష్ట్ర బిజెపి మద్దతు తెలిపిందని, కాని కేంద్ర బిజెపి మాత్రం రాష్ట్ర బిజెపి నిర్ణయానికి విరుద్ధంగా బిసి బిల్లును ఆమోదించకపోవడంలో అంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. బిజెపి పార్టీ ఒకే పార్టీ ఒకే విధానం ఉన్నట్లయితే ఇప్పటికైనా స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. బిసి ఉద్యమకారుడు, బిసిల డిమాండ్ల సాధన కోసం గత 20 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నా కనీసం నిరాహార దీక్ష చేస్తున్న నాయకులతో చర్చించకపోవడం అత్యంత బాధాకరమన్నారు . ఇప్పటికే నిరాహార దీక్ష చేస్తున్న బత్తుల సిద్దేశ్వర ఆరోగ్యం క్షీణించిందని, తక్షణమే కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు సిద్దేశ్వర తో మాట్లాడి దీక్ష విరమింప చేసేలా చర్యలు తీసుకోవాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ కోరారు.

బత్తుల సిద్దేశ్వర ఆరోగ్యం రోజురోజుకు క్షీణిస్తుందని, ఈ దశలో కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే ఆయనకు ప్రాణ అని కలిగే ప్రమాదం ఉందని శ్రీనివాస్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. బిసి ఉద్యమకారుని ప్రాణాలకు హాని జరిగితే కేంద్ర ప్రభుత్వం రాజకీయంగా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. రెండు రోజుల్లోనే సిద్దేశ్వరకు మద్దతుగా హైదరాబాదులో అఖిలపక్ష పార్టీలు, బిసి సంఘాలు, కుల సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి దేశవ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుడుతామని జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు.

# 23నుంచి భారత్ అమెరికా వాణిజ్య చర్చలు

- టారీఫ్ విధింపుల దశలో అత్యంత కీలకం
- ట్రంప్ దెబ్బ నుంచి ఉపశమనానికి దారి
- డీల్ ఖరారుకు అగర్వాల్ బృందం కసరత్తు



న్యూఢిల్లీ : భారత్ అమెరికా మధ్య వాణిజ్య చర్చలు ఈ నెల 23వ తేదీ నుంచి జరుగుతాయి. ట్రంప్ భారీ స్థాయి సుంకాలు , ప్రపంచవ్యాప్త వాణిజ్య ప్రచ్ఛన్న పోరు దశలో ఇరుదేశాల మధ్య సంప్రదింపులు కీలక పరిణామం అయ్యాయి. ట్రంప్ 2 దశలో కూడా అమెరికా భారతదేశంతో పటిష్ట వాణిజ్య బంధానికి ఉత్సాహం చూపుతోంది. ఇప్పటికే అమెరికా ఈ దిశలో భారత్‌తో వాణిజ్య ఒప్పంద సంబంధిత నియమ నిబంధనలు ( టిఎంఆర్) ఖరారుకు సిద్ధం అవుతోంది. ం ఇందులో భాగంగా టారిఫ్‌లు, నాన్ టారీఫ్ విషయాలు, కస్టమ్స్ సరళీకృతం వంటి పలు అంశాలతో మొత్త 19 అధ్యాయాల ఒప్పందం కుదురుతుందని భావిస్తున్నారు.

అమెరికాతో వాణిజ్య ఒప్పంద చర్చలకు ఇప్పటికే భారతీయ అధికార బృందం అక్కడికి వెళ్లనుంది. ట్రంప్ ఇటీవల తమ భారీ సుంకాల విధింపునకు 90 రోజుల విరామం ప్రకటించారు. ఈ గడువులోగానే ఇరుదేశాల మధ్య వాణిజ్య ఒప్పందం ఖరారుకు యత్నిస్తున్నారు. ముందుగా ప్రస్తుత పరిస్థితులలో ఇరు పక్షాల మధ్య అభిప్రాయ బేడాలను తొలిగించుకోవడం జరుగుతుంది. తరువాత అధికారికంగా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బిటిఎ)కు రంగం సిద్ధం చేసుకుంటారు.

ట్రంప్ వైఖరిని బట్టి, భారత్‌తో ఆయనకు ఇంతకు ముందటి సత్సంబంధాల నేపథ్యంలో ఇరుదేశాల మధ్య సరికొత్త వాణిజ్యపరమైన డీల్‌కు అన్ని అవకాశాలు ఉన్నాయని విశ్లేషిస్తున్నారు. భారతదేశం తరఫున వాణిజ్య శాఖలో అదనపు కార్యదర్శి రాజేష్ అగర్వాల్ ప్రధాన దూతగా వ్యవహరిస్తారు. ఆయన ఆధ్వర్యంలోనే భారత బృందం ముఖాముఖి చర్చలు జరుపుతుంది. ఇటీవలే ఆయనను వాణిజ్య శాఖ కార్యదర్శిగా నియమించారు. అక్టోబర్ 1 నుంచి ఈ బాధ్యతలు స్వీకరిస్తారు. ఇరు దేశాల మధ్య మూడురోజుల పాటు సంప్రదింపులు జరుగుతాయి.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




## యువత బెట్టింగ్‌కు దూరంగా ఉండాలి

**- సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్**



**చౌటుప్పల్, ఏప్రిల్ 20 (వార్తా వేదిక సూర్య):** ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌కు జరుగుతున్న సందర్భంగా స్మార్ట్ ఫోన్‌లో ఆన్లైన్ గేమ్స్‌కి యువత బెట్టింగ్ దూరంగా ఉండాలని మద్యం సేవించి మైకంలో ఛాలెంజ్‌గా బెట్టింగ్ పెట్టి మీరు ఇబ్బందులకు గురి కావద్దని మీ కుటుంబాన్ని దూరం చేసుకోవద్దని మీ మీద ఎన్నో ఆశలతో మీ కుటుంబం ఆధారపడి ఉంటుంది కావున మీ జీవితాన్ని స్మైల్ చేసుకోకుండా మీ కుటుంబానికి భరోసాగా ఉండాలని సమాచార హక్కు రక్షణ చట్టం-2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు , సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్ యువతకు పత్రిక ప్రకటన ద్వారా తెలుపుతున్నాను.

## మార్కెట్ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్‌కు సన్మానం


**చౌటుప్పల్, ఏప్రిల్ 20 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్ ను ఆదివారం రామాలయం వద్ద ఏర్పాటు చేస్తే కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్



పూలమాల వేసి శాలువా తో సత్కరించి అభినందించారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు పెద్ది సుధాకర్ శర్మ పంతులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దండ అరుణ్ కుమార్, అన్నెమోని గోవిందరాజు, మామిడి రాములు, మునుకుంట్ల జంగయ్య, జక్కర్తి శేఖర్, మామిడి శివ కుమార్, మొగుదాల రాకేష్, అన్నెమోని శివాజీ, వర్కాల ప్రసాద్, బత్తుల వికాస్, సారథి పాల్గొని అభినందిం చారు.

## కార్యకర్త వివాహ వేడుకకు హాజరైన కాటా శ్రీనివాస్ గౌడ్

**పటాన్చెరు,ఏప్రిల్ 20 (వార్తా వేదిక సూర్య):**
సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మల్లేష్ వివాహ వేడుక పటాన్చెరు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు



పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. మరియు గుమ్మడిదల, జిన్నారం కాంగ్రెస్ నాయకులు పుట్ట నరసింగరావు, శ్రీకాంత్ రెడ్డి, కృష్ణ, సురేష్ సుధాకర్ మైపాల్ రెడ్డి, మల్లేష్ మరియు కార్యకర్తలు హాజరయ్యారు.

## ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

**మునుగోడు,ఏప్రిల్ 20 (వార్తా వేదిక సూర్య):**
టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా తెలుగుదేశం పార్టీ పుట్టిన నాటి నుంచి పనిచేస్తున్న నాయకులను సన్మానించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ బడుగు లక్ష్మయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ లో వరగంటి సాయిలు గౌడ్



చౌటుప్పల్ పట్టణ అధ్యక్షుడిగా మూడు పర్యాయాలు పనిచేసినందుకు మేము ఈరోజు వారిని సన్మానించుకోవడం జరిగింది. ఇలాంటి కార్యకర్తలు ఉన్నంతకాలం తెలుగుదేశం పార్టీ బతికే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు సుంకరి జంగయ్య గౌడ్, నాయకులు పాల్గొన్నారు.





## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు, దేవాలయంలో పూజలు

**చౌటుప్పల్, ఏప్రిల్ 20 (వార్తా వేదిక సూర్య):**
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను చౌటుప్పల్‌లో ఆదివారం టిడిపి మునుగోడు నియోజకవర్గం ఇన్చార్జి బడుగు లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

స్థానిక రామాలయంలో చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో ఉండి పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని టిడిపి నాయకులు పూజలు చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే బడుగు, బలహీన వర్గాలకు తగిన గుర్తింపు లభించిందన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా టిడిపికి పూర్వ వైభవం సంతరించుకుంటుందని, మళ్లీ మంచి రోజులు వస్తాయన్నారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు ఒరగంటి సాయిలు, ఒరగంటి బోవయ్య లను శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమాలలో నాయకులు నల్ల పర్వతాలు, వర్కాల వెంకటేశం, సుంకరి జంగయ్య, సిలివేరు రాజు, ముత్యాల పాపిరెడ్డి, తడక కోటేష్, గోవిందా చారి, గోశిక పాండు, తణుకునూరి శ్రీనివాస్, నూనె వెంకటేష్, గుర్రం నరసింహ, యాట వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణకు దేశం మొత్తం ఏకం కావాలి

**తుర్కపల్లి,ఏప్రిల్ 20 (వార్తా వేదిక సూర్య):**
తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనవత్ శంకర్ నాయక్ గారి ఆధ్వర్యంలో చొక్ల తండా,రుస్తాపూర్, పెద్దతండా మరియు బాబుల నాయక్ తండా గ్రామాల్లో గల్లి గల్లి తిరుగుతూ ప్రజాస్వామ్య పరిరక్షణకు దేశం మొత్తం ఏకం కావాలని రాజ్యాంగాన్ని కాపాడుకుందాంమని , అహింసా, శాంతి సిద్ధాంతాలను అలవర్చిన మహాత్మా గాంధీని స్మరించుకుందాం రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా అందరికీ సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచన లను కాపాడుకుందాం అంటూ గత కొన్ని రోజులుగా స్వతంత్ర సమరయోధులు జాతిపిత మహాత్మా గాంధీ, అలాగే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, వారి పట్ల నిండు పార్లమెంట్ సాక్షిగా చులకన చేసి మాట్లాడిన విషయాలను తెలంగాణ ప్రజానీకానికి తెలపడానికి పాదయాత్ర చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ చాడా భాస్కర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ ధనవత్ మోహన్ బాబు, మండల ఉపాధ్యక్షులు భూక్య రాజారామ్ నాయక్,సుదర్శన్ గౌడ్,జిల్లా



నాయకులు పంగాల బాలకృష్ణ, నాయకులు మాలోత్ ధర్మ నాయక్,బీసీ సెల్ జిల్లా కోర్డినేటర్ దేవరుపల ఐలయ్య ,బీసీ సెల్ చైర్మన్ రామగోని వెంకటేష్ గౌడ్,ఎస్సీ సెల్ చైర్మన్ రఘు, ఆలేరు నియోజకవర్గ ఎస్టీ సెల్ కార్యదర్శి ధరవత్ సురేష్ నాయక్,గ్రామ శాఖ భూక్య వెంకటేష్,గజ్జి వెంకటేష్,ధనవత్ రాములు,మోర్య రాంసింగ్ NSUI నిఖిల్ గౌడ్,ఆలేరు యూత్ జనరల్ సెక్రెటరీ బానోత్ వినోద్ నాయక్,యూత్ అధ్యక్షుడు రమేష్, నాయకులు



శ్రీరామ్ మూర్తి,ప్రసాద్,వెంకటేష్,మంగు నాయక్,బాలు గౌడ్, యాదగిరి, నర్సిమా,మధు, పంతు,రంజిత్, దవ్,గోవింద్, పద్మ, రేనా, శారదా, చాంది,చాప్లీ,మంగ్లీ, మంగతి, వాలి, రాతిరం, నవీన్,రాజేష్,రెడ్డి, మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గోశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ డా.వినోద్ కుమార్

**అనంతపురం,ఏప్రిల్ 20 (వార్తా వేదిక సూర్య):**
అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్దన్న ఇస్కాన్ గోశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సందర్శించారు. ఆదివారం ఇస్కాన్ గోశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ గోవులకు పచ్చ గడ్డి, అరటిపండ్లు, బెల్లంను స్వయంగా తినిపించారు. ఈ సందర్భంగా ఇక్కడ ఎన్ని ఆవులు ఉన్నాయి, గోశాలను ఎప్పుడు ఏర్పాటు చేశారు, ఎన్ని ఎకరాల విస్తీర్ణంలో గోశాల ఉంది, గోవులన్నీ బలంగా ఉన్నాయా, రోజు ఉదయం, మధ్యాహ్నం సాయంత్రం వాటికి ఇవ్వడానికి గడ్డికి ఇబ్బంది లేదా, తదితర వివరాలను ఇస్కాన్ గోశాల ఇంచార్జిని జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇస్కాన్





గోశాలలో 440 ఆవులు ఉన్నాయని, 2.70 ఎకరాలలో గోశాల ఉందని, గడ్డికి ఇబ్బంది లేదని, ఇతర వివరాలను ఇస్కాన్ గోశాల ఇంచార్జి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గోవుల సంరక్షణ బాగా చేయాలన్నారు. అనంతరం గోశాలలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు జిల్లా కలెక్టర్ కి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా గోశాలకు అవసరమైన అదనపు భూమి కేటాయించాలని జిల్లా కలెక్టర్ ని ఇస్కాన్ గోశాల ఇంచార్జి కోరారు. నగరంలో పశువులు ఎక్కువగా ఉన్నాయని, వాటిని అక్కడ తీసుకెళ్లి సంరక్షిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనాయుడు, నగర పాలక సంస్థ కమిషనర్ బాలరాజు, పశు సంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, తహసీల్దార్ లు పుణ్యవతి, మోహన్ రావు, పశుసంవర్ధక శాఖ ఏడి రత్నకుమార్, ఇస్కాన్ గోశాల ఇంచార్జి దామోదర్ గౌరంగ దాస్, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ఎకో టౌన్

(మొదటి పేజీ తరువాయి)

పరిశుభ్రమైన నగర నమూనాలు, నదుల పునరుజ్జీవ విధానాలపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఈఎక్స్, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, పీ9 ఎల్ఎల్పీ, నిప్పాన్ స్టీల్ ఇంజనీరింగ్, న్యూ కెమికల్ ట్రేడింగ్, అమితా హోల్డింగ్స్ సంస్థలతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది. ఈ మేరకు సీఎం సమక్షంలో లెటర్స్ ఆఫ్ ఇంటెంట్‌పై తెలంగాణ ప్రభుత్వ అధికారులు, కంపెనీల ప్రతినిధులు సంతకాలు చేశారు. కిటాక్యూషు మాదిరిగా హైదరాబాద్‌ను శుభ్రమైన, సుస్థిర నగరంగా తీర్చిదిద్దే దిశగా ఈ ఒప్పందాలు జరిగాయి. ఒకప్పుడు పారిశ్రామిక కాలుష్యంతో ఇబ్బందులు పడ్డ కిటాక్యూషు నగరం ఇప్పుడు ప్రపంచంలోని పరిశుభ్రమైన నగరాల్లో ఒకటిగా ఎలా మారిందో మేయర్ టేకుచి వివరించారు. తమ అనుభవాలు, పర్యావరణ పరిరక్షణకు చేపట్టిన ఆవిష్కరణలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలంగాణతో పంచుకునేందుకు ఆసక్తి ప్రదర్శించారు.

**పెట్టుబడులకు అనువైన వాతావరణం..**

పరిశ్రమల అభివృద్ధికి తెలంగాణ అత్యంత అనుకూలమైన రాష్ట్రంగా వృద్ధి చెందిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తితోపాటు తమ ప్రభుత్వం అందిస్తున్న పారదర్శక పాలన జపాన్ కంపెనీల పెట్టుబడులకు అనువైన వాతావరణాన్ని కల్పిస్తున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా హైదరాబాద్-కిటాక్యుషు నగరాల మధ్య విమాన ప్రయాణ సౌకర్యం ఏర్పాటు చేయాలనే అంశం చర్చకు వచ్చింది. హైదరాబాద్‌లో జపనీస్ భాష పాఠశాల ఏర్పాటు చేసే ప్రతిపాదనను ముఖ్యమంత్రి ప్రస్తావించారు. జపాన్‌లో యువశక్తి అవసరం ఎక్కువగా ఉందని, మన యువతకు జపనీస్ భాషపై నైపుణ్యం కల్పిస్తే.. అంతర్జాతీయంగా వారికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని అన్నారు. ఈ పర్యటనలో భాగంగా తెలంగాణ ప్రతినిధి బృందం మురాసాకి పునరుజ్జీవ ప్రాజెక్టును సందర్శించింది. గతంలో కాలుష్య కాసారంగా ఉన్న ఈ నది.. పరిశుభ్రమైన నదీతీరంగా మారిన తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. అంతకుముందు సీఎం రేవంత్ బృందానికి కిటాక్యుషులో స్థానిక సంప్రదాయ రీతిలో స్వాగతం లభించింది.




**నిర్బంధం బద్దలైంది.. ఇంద్రవెల్లి రెక్కలు విప్పుకొంది: రేవంత్**

జల్.. జంగిల్.. జమీన్ అంటూ హక్కుల కోసం పోరాడి, అసువులు బాసిన అడవి బిడ్డలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాళి అర్పించారు. వారి పోరాటం సదా స్ఫూర్తిదాయకమన్నారు. ఇంద్రవెల్లి అమరుల సంస్మరణ దినం సందర్భంగా ఆయన ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. "నాలుగు దశాబ్దాల నిర్బంధం బద్దలైంది. ఇంద్రవెల్లి స్వేచ్ఛగా రెక్కలు విప్పుకొంది. నాకు అండగా నిలిచి.. ఇంద్రవెల్లి కొండల్లో దండోరా మోగించిన ఆదివాసీలకు అన్నగా, ఆత్మీయులకు దన్నుగా తీసుకున్న నిర్ణయం స్వేచ్ఛ" అని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

## ఉప ఎన్నికలొస్తున్నాయ్..!

(మొదటి పేజీ తరువాయి)

నెలలో 31 ఉండదని ఎంత నిజమో, రేవంత్ రెడ్డి మాటలు కూడ అంతే అని ఎద్దేవా చేశారు.

**మంచి పనులను బిఆర్ఎస్ ఎప్పుడూ అడ్డుకోలేదు**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కెటిఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి ఎపి ముఖ్యమంత్రిగా చంద్రబాబు మంచి పనులు చేశారని అన్నారు. చంద్రబాబు తీసుకొచ్చిన హైటెక్ సిటీ సహా.. ఐటీ అభివృద్ధిని తాము కొనసాగించామని చెప్పారు. వైఎస్ ఆరోగ్యశ్రీ అనే మంచి పథకం పెట్టారని అసెంబ్లీలో కెసిఆర్ అన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మంచి పనులను బిఆర్ఎస్ ఎప్పుడూ అడ్డుకోలేదని ఆయన స్పష్టం చేశారు. కానీ రేవంత్ రెడ్డి సర్కార్ కెసిఆర్ ఆనవాళ్ళను చెరిపేస్తానంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**బిఆర్ఎస్ రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలి**

ఈనెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుండి పెద్ద ఎత్తున తరలి రావాలని కెటిఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. 27న ఉదయం రాష్ట్ర వ్యాప్తంగా గులాబీ జెండా ఎగురవేయాలని చెప్పారు. నియోజకవర్గాల్లో జెండా దిమ్మెలకు గులాబీ రంగు వేసుకోవాలని, దిమ్మె లేకపోతే గుంపు మేస్త్రీతో కొత్తవి కట్టుకోవాలని తెలిపారు. గుంపు మేస్త్రి అంటే కట్టేటోడు అని, రేవంత్‌రెడ్డి కూలగొట్టే గుంపు మేస్త్రీ అని పేర్కొన్నారు.

మూసీ పేరుతో ఇళ్ళు కూలగొడుతుంటే అడ్డుకున్నది గులాబీ జెండా.. లగచర్ల గిరిజన రైతుల కోసం పోరాటం చేసింది గులాబీ జెండా అని చెప్పారు. తెలంగాణ ప్రజలకు రక్షణ కవశం గులాబి జెండా అని, ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉండేది బిఆర్ఎస్‌నే అని పేర్కొన్నారు.బిజెపి, కాంగ్రెస్ పార్టీ కలిసి బిఆర్ఎస్‌ను లేకుండా చెయ్యాలని కంకణం కట్టుకున్నాయని ఆరోపించారు. ఈనెల 27 బహిరంగ సభతో కాంగ్రెస్,బిజెపి పార్టీల గుండెలు జారాలని కెటిఆర్ వ్యాఖ్యానించారు.

## ధాన్యం కొనుగోళ్లు ఇక చకచకా..

(మొదటి పేజీ తరువాయి)

మల్కాజిగిరి, నల్లగొండ, నిజామాబాద్, సంగారెడ్డి, సిద్దిపేట,సూర్యాపేట,వికారాబాద్ జిల్లాలు ఉన్నాయి. ఒక్క కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో మా త్రమే 34 కొనుగోలు కేంద్రాలు ప్రతిపాదించగా, వరి కోత లు ఆలస్యం కారణంగా ఇప్పటి వరకు ఒక్క కొనుగోలు కేంద్రం కూడా ప్రారంభం కాలేదు. మిగతా ఇరవై జిల్లాల్లో కొనుగోలు కేంద్రాలు చురుకుగా పనిచేస్తున్నాయి.

**రబీలో 57లక్షల ఎకరాల్లో వరి**

ప్రస్తుత రబీ సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 57 లక్ష ల ఎకరాలలో రైతులు వరిపండించినట్లుగా అం చనా. సుమారు 127.50 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి అవుతుందని అధికారులు తెలిపారు. ఇప్పటికే దాదాపు 5.77 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు చేశారు. ఏప్రిల్ నెలాఖరు నాటికి కొనుగోలు కేంద్రాలకు చేరుకున్న వరి ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలని లక్షంగా పెట్టుకున్నారు. ఏప్రిల్ 18వ తేదీ నాటికి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద 2.74 లక్షల మెట్రిక్ టన్నుల మేరకు ధాన్యం చేరి ఉందన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## ఓయూలో ఘనంగా బీసీ ఉద్యమ నేత లింగంగౌడ్ జన్మదిన వేడుకలు

**సికింద్రాబాద్, ఏప్రిల్ 20 (వార్తా వేదిక సూర్య):** గత రెండు దశాబ్దాలుగా బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ జన్మదిన వేడుకలను ఓయూలోని ఆర్ట్స్ కళాశాల వద్ద వివిధ విద్యార్థి సంఘాలు మరియు ప్రజా సంఘాలు బహుజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ గౌడ్ ఏఐఎస్ఎఫ్ నాయకులు గ్యార నరేష్ ఎన్ ఎం శ్రీకాంత్ యాదవ్ ఆల్ మాల విద్యార్థి సంఘం ఓయూ అధ్యక్షులు నామ సైదులు విజయనాయక్ ఓయు జెఏసి చైర్మన్ బండి నరేష్ బిఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు రవికిరణ్, బిఎస్ఎఫ్ అధ్యక్షులు బోరెల్లి సురేష్ డా. కొమ్ము కిరణ్ ఎన్ఎస్ యుఐ నాయకులు శిరీష్

## విద్యుత్ షాక్ తగిలి రైతు మృతి..

**పెద్ద శంకరంపేట,ఏప్రిల్ 20 (వార్తా వేదిక సూర్య):**
పెద్ద శంకరంపేట్.. తన సొంత పొలంలో వరి పంటకు నీరు పెడుతుండగా విద్యుత్ వైరు షాక్ తగలడంతో నాగధర్ బేతయ్య అనే రైతు మృతి చెందిన సంఘటన పెద్ద శంకరంపేట మండల పరిధిలోని మక్త లక్ష్మాపూర్ లో ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది.. పెద్ద శంకరంపేట ఎస్సై శంకర్ తెలిపిన వివరాలు ప్రకారం లక్ష్మాపూర్ కు చెందిన నాగధర్ బీతయ్య తాను పండిస్తున్న వరి పంట చుట్టూ అడవి పందుల రక్షణ కోసం విద్యుత్ వైర్లను ఏర్పాటు



చేసుకున్నాడు.. ఈ క్రమంలో ఆదివారం తెల్లవారుజామున తన పంట పొలంలో వరి పంటకు నీరు పెట్టేందుకు వెళ్లగా ప్రమాదవశాత్తు విద్యుత్ వైరు షాక్ తగలడంతో రైతు అక్కడికక్కడే మృతి చెందాడు.. మృతుడికి ఒక కుమారుడు ఇద్దరు కుమార్తెలు ఉండగా అందరి వివాహాలు జరిపించాడు.. మృతుడి భార్య దుర్గమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేట ఎస్ఐ తెలిపారు.. పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించినట్లు పోలీసులు తెలిపారు..

## జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్



**సికింద్రాబాద్, ఏప్రిల్ 20 (వార్తా వేదిక సూర్య):** జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లిని ఆదివారం బౌద్ధ నగర్ డివిజన్ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె ఆదివారం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఆ యొక్క అమ్మ వారి ఆశీస్సులు ఎల్లపుడూ ఉండా లని ఆకాంక్షించారు అదేవిధంగా ప్రతి ఒక్కరి కుటుంబంలో మంచి జరగాలని పేర్కొన్నారు.

## నవ యువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణకు ప్రారంభమైన రిజిస్ట్రేషన్

### ఏప్రిల్ 30 తేదీ వరకు రిజిస్ట్రేషన్

### మే 1 వ తేదీ నుంచి 30 తేదీ వరకు శిక్షణ తరగతులు

**మైలర్‌దేవ్‌పల్లి,ఏప్రిల్ 20 (వార్తా వేదిక సూర్య):**
రాజేంద్రనగర్ సర్కిల్‌లో నవ యువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం మైలర్ దేవ్‌పల్లి డివిజన్‌లోని భావన ఋషి కాలనీ, శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ భవనంలో ఈ నెల 30 తేదీ వరకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు రిజిస్ట్రేషన్ జరుగును. మే 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు తరగతులు కొనసాగనుంది.

ఈ కార్యక్రమంలో రిజిస్ట్రేషన్లు ప్రారంభించగా, విద్యార్థులు, విద్యార్థినులతో పాటు హోమ్ మేకర్స్ కూడా ఉత్సాహంగా పాల్గొంటున్నారు. శిక్షణలో బేసిక్ కంప్యూటర్ కోర్సు, టైపింగ్ & రైటింగ్, మరియు సి లాంగ్వేజ్ లాంటి అంశాలు బోధించనున్నారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ, యువతకు ఉపయోగపడే ప్రాజెక్టులపై తమ క్లబ్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. అలాగే, క్లబ్ సాంస్కృతిక కార్యదర్శి గోంత్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ, సాంకేతిక విజ్ఞానం ఈ రోజుల్లో ఎంతో అవసరం కావడంతో ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం సామల యాదయ్య, కొంకటి ఆంజనేయులు, చిరంజీవి , ఇప్ప రమేష్, విద్యార్థులు, హోమ్ మేకర్ లు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే

**టిఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వహణ అధికారి కేటీఆర్.**
**మొయినాబాద్ మండలం తాజా మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు కోట్ల నరోత్తం రెడ్డి**
**వందలాది మందితో బీఆర్ఎస్‌లో చేరిక.**

**మొయినాబాద్,ఏప్రిల్ 20 (వార్తా వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీపై ప్రజలు విసిగి చెంది విమర్శలు చేస్తున్నారని ఇందుకు నిదర్శనం టిఆర్ఎస్ పార్టీ గెలుపు అని తెలంగాణ రాష్ట్ర టిఆర్ఎస్ కార్యనిర్వహణ అధికారి కేటీఆర్ అన్నారు. ఆదివారము రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం మండల సర్పంచ్ల సంఘం తాజా మాజీ అధ్యక్షుడు కోట్ల నరోత్తం రెడ్డి ఆధ్వర్యంలో వందలాది మంది



కేటీఆర్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కార్తీక్ రెడ్డి కొంపల్లి వారి ఆధ్వర్యంలో కేటీఆర్ సమస్యలు టిఆర్ఎస్ లో చేరిన కోట్ల నరోత్తం రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై ప్రజలు విసుగు చెందారని తెలిపారు టిఆర్ఎస్ పార్టీకి పునర్జీవం రానున్నదని ఆయన అన్నారు కెసిఆర్ ప్రజల పాలన ఎంతో బాగుండేదని తెలిపారు ప్రస్తుత కాలంలో ప్రజలు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారని తెలిపారు ఇప్పటికైనా ప్రజలు గుర్తెరిగి రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీని గెలిపించుకోలేనందుకు కృషి చేద్దామని పేర్కొన్నారు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టిఆర్ఎస్ పార్టీ గెలిపే ఖాయమని ఆయన బీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దారెడ్డి వెంకటరెడ్డి, రవి యాదవ్ నారాయణ రెడ్డి మాణిక్ రెడ్డి జేవంత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### మైలర్‌దేవ్‌పల్లిలో సిబిఎన్ ఆర్మీ ఆధ్వర్యంలో కన్నుల పండువగా

# నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు

**మైలర్‌దేవ్‌పల్లి,ఏప్రిల్ 20 (వార్తా వేదిక సూర్య):**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టిన రోజును పురస్కరించుకొని, రాజేంద్రనగర్ సర్కిల్‌లోని మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో సిబిఎన్ ఆర్మీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం టీఎన్జీవోస్ జీహెచ్ ఎంసీ పార్క్ లో నిర్వహించబడింది, దీనిలో అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ కార్యక్రమం జరగగా, పలువురు ప్రముఖులు పాల్గొని చంద్రబాబు నాయుడు రాజకీయ జీవితాన్ని కొనియాడారు. వారు మాట్లాడుతూ చంద్రబాబు తమ దశాబ్దాల రాజకీయ అనుభవంతో రాష్ట్ర అభివృద్ధికి అద్భుతమైన సేవలు అందిస్తున్నారు. టెక్నాలజీ, మౌలిక సదుపాయాలు, రైతుల సంక్షేమం వంటి రంగాల్లో ఆయన చేసిన కృషి మరపురానిది" అని తెలిపారు. యువతకు మార్గదర్శకుడిగా ఆయన ప్రేరణగా నిలుస్తున్నారని చెప్పారు. ఈ వేడుకలో పాల్గొన్న ప్రముఖులు బండారి యాదగిరి కాశీగారి యాదగిరి, యంజాల మహేష్ రాజు, ఏర్వ సత్యనారాయణ, తిరుమల వెంకటేష్, కుంకుల్లా దత్తు, శివ, నారాయణ, బాస శ్రీనివాస్, మహిపాల్, సీతారాం పాండు, గట్టయ్య, శేఖర్ గౌడ్,



కొండల్, మహేందర్, ప్రభాకర్ గౌడ్, సంతోష్ గౌడ్, మధు, మునిగిపాటి వెంకటేష్, స్వామి గౌడ్, దేవేందర్, వడిగాచర్ల మల్లేష్, శరణమ్మ, పుష్ప, గౌతమీ. ఈ కార్యక్రమం సిఎన్‌బి అభిమానుల ఐక్యతకు ప్రతిరూపంగా నిలిచింది.

# గణిత విపంచి బిరుదు ప్రధానం అభినందనీయం

**తొర్రూరు, ఏప్రిల్ 20 (వార్తా వేదిక సూర్య):** గణిత శాస్త్రంలో ఎన్నో పరిశోధనలు చేసి సులువుగా బోధించడానికి ఎనలేని కృషిచేసిన నరసింహామూర్తి సేవలు అభినందనీయమని పిఎసిఎస్ చైర్మన్ కాకినాడ హరి ప్రసాద్ రావు అన్నారు.

తోరూర్ డివిజన్ కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తొర్రూరు లో మండలం అమ్మాపురం గ్రామ వాస్తవ్యులు అడ్లూరి నరసింహామూర్తి గణిత శాస్త్రంలో జలది గణిత విజ్ఞాన వేదిక లో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చిదురాల నవీన్ అధ్యక్షతన జరిగిన ఈ యొక్క సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ తొర్రూరు ప్రాంతం నుండి గణిత శాస్త్ర అష్టావధానీగా ఉండటం గర్వకారణమనీ



అన్నారు,వారి కృషి ఎనలేనిదని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు డాక్టర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, తమ్మెర లక్ష్మీనరసింహారావు, డాక్టర్ ఎల్ వెంకటేష్ రెడ్డి, డాక్టర్ రామ నరసయ్య,రామేశ్వర రాజు, తమ్మెర విశ్వేశ్వరరావు, తెలంగాణ సామాజిక రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి రాంబాబు, షాట్ అధ్యక్షుడు తీగల కృష్ణారెడ్డి, లైన్స్ క్లబ్ సభ్యులు ముదుపు రవీందర్ రెడ్డి, మహమ్మద్ జలీల్, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ కాలనీలో యువత స్ఫూర్తిదాయక కార్యక్రమాలు

**శుభ్రత, శారీరక ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి -**
**దేవాలయ కమిటీ ముందడుగు**

**మైలర్‌దేవ్‌పల్లి,ఏప్రిల్ 20 (వార్తా వేదిక సూర్య):**
రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలర్ దేవ్‌పల్లి డివిజన్‌లో ఆదర్శ కాలనీ ప్రాంతంలో ఉన్న శ్రీ అభయాంజనేయ దేవాలయం ప్రాంగణంలో, ఆదివారం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులచే స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా, విద్యార్థులు పరిసరాలను శుభ్రపరిచే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అంతేగాక, ఆరోగ్య పరిరక్షణకు దోహదపడే సూర్య నమస్కారాలు



మరియు కర్రసాము శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహించాడం జరిగింది. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు యువతలో సామాజిక బాధ్యతను పెంపొందించడమే కాకుండా సాంస్కృతిక విలువలను సైతం అర్థం చేసుకునేలా చేస్తాయి. మానసికంగా మరియు శారీరకంగా ఆరోగ్యంగా ఉండటానికి సూర్య నమస్కారాలు, కర్రసాము వంటి ప్రాచీన విద్యలు ఎంతో ఉపయోగకరమైనవని వారు అన్నారు. ఇదే స్థితిలో ప్రతివారం ఇలాంటి కార్యక్రమాలను కొనసాగించాలని నిర్ణయించుకున్నారు. స్థానికులు కూడా ఈ కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ పాల్గొనాలని కమిటీ సభ్యులు కోరారు.





### చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా

# ప్రభుత్వ ఆసుపత్రిలో అన్న ప్రసాద వితరణ

**నల్లగొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 20 (వార్తా వేదిక సూర్య):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి, నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు సందర్భంగా నల్గొండ నియోజకర్గ మాజీ ఇంచార్జి



ఎల్.వి.యాదవ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో కేక్ కట్ చేసి సుమారు 400 మందికి అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్ల ఆయుఆరోగ్యములతో చల్లగా ఉండాలని కోరుకుంటున్నామన్నారు.చంద్రబాబు నాయుడు దేశంలో నే విజనరీ లీడర్ అని బడుగు బలహీనవర్గాల నాయకుడని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాయుడు ఉన్నప్పుడు హైదరాబాద్ ను ప్రపంచంలో గుర్తింపు తీసుకొచ్చింది నారా చంద్రబాబు నాయుడు అని ,హైటెక్ సిటీ నిర్మించి సాఫ్ట్ వేర్ రంగం అభివృద్ధి చేయడం తో అత్యదిక వేతనాలతో ఎన్నో లక్షల మంది ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు, అవటర్ రింగ్ రోడ్డు , శంషాబాద్ అంతర్జాతీయ ఎయిర్ పోర్ట్, జినోమ్ వ్యాలీ ,మెక్రో సాఫ్ట్, ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు చేపట్టి తెలంగాణ ను అభివృద్ధిలో దేశంలో ముందు వరుసలో ఉంచారు అని తెలిపారు. చంద్ర బాబు నాయుడు సృష్టించిన సంపద తోనే గత టిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం రాష్టాన్ని నడుపుతూ గొప్పలు చెపుతున్నరని తెలిపారు,ఎన్నో పాలన సంస్కరణలు చేసి దేశంలోనే ఉత్తమ ముఖ్యమంత్రి గా గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూరెళ్ల విజయ్ కుమార్, గుండు వెంకటేశ్వర్లు, ఎం.కే.ఐ.సిద్ధిక్, ఏం ఏ.రఫీక్, మహేశ్వరం గోపాల్,కొండేటి దయాకర్, కంచనపల్లి క్రాంతికుమార్, గంగాధర్ స్వరాజ్ ఆరెళ్ల కొండల్, దాడి మధుసూదన్ రెడ్డి, తిరుపతయ్య, జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బీసీ నేత లింగం గౌడ్ జన్మదినం సందర్భంగా ఏరియా ఆసుపత్రిలో పండ్లు, బ్రేడ్లు పంపిణీ చేసిన బీసీ సంఘం నాయకులు

**సికింద్రాబాద్,ఏప్రిల్ 20 (వార్తా వేదిక సూర్య):**
గత రెండు దశాబ్దాలుగా బీసీల కోసం పోరాడుతున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ జన్మదినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రోగులకు పండ్లు మరియు బ్రెడ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా ఏలాంటి స్వార్థం లేకుండా కేవలం బడుగు బలహీన వర్గాల కోసం, నిరుద్యోగ యువత కోసం, విద్యార్థుల స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్స్ కోసం లింగంగౌడ్ పోరాడడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ధోనీటి శేఖర్ నక్క నాగరాజు పాల్గొన్నారు.

# కార్పోరేట్ సెలూన్‌లను అడ్డుకోవాలి



**వలిగొండ, ఏప్రిల్ 20 (వార్తా వేదిక సూర్య):** నాయి బ్రాహ్మణుల జీవితాలను చిన్నాభిన్నం చేసే విధంగా వస్తున్న కార్పోరేట్ సెలూన్ లను ప్రభుత్వం అడ్డుకట్ట వేసి నాయి బ్రాహ్మణులను ఆదుకోవాలని ఆ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల భిక్షం ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మండల కేంద్రంలో రాచమల్ల తిరుపతయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన నాయి బ్రాహ్మణ సంఘం సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల సంక్షేమం కోసం అధికంగా నిధులు కేటాయించాలని, 100 కోట్ల విద్యుత్ బకాయిల సబ్సిడీకి ప్రభుత్వం ప్రత్యేక జీవో తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. నాయి బ్రాహ్మణ స్త్రీలకు బ్యూటీ పార్లర్ శిక్షణ ఇవ్వాలని వారి సంక్షేమానికి ప్రత్యేకంగా 500 కోట్ల రూపాయల నిధులను కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వం ఇచ్చిన విధంగా బీసీ బందు లాగా ప్రత్యేక పథకాన్ని ఇవ్వాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకంలో నాయి బ్రాహ్మణులకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి, వృత్తి నైపుణ్యం పెంచుకునే విధంగా శిక్షణ ప్రభుత్వం ఇవ్వాలని ఆయన కోరారు. అదేవిధంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, వివిధ దేవాలయాల కళ్యాణకట్టలో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన అన్నారు. తెలంగాణలోని ప్రతి ఆర్టీసీ బస్టాండ్ కాంప్లెక్స్‌లలో సెలూన్ నెలకొల్పే విధంగా గ్రామీణ పట్టణ ప్రాంత నాయి బ్రాహ్మణులకు ప్రత్యేక అవకాశం కల్పించాలని అన్నారు. అతి త్వరలో గ్రామ గ్రామాన గ్రామ కమిటీలను ఏర్పాటు చేసుకొని ఆగస్టులో జిల్లా కమిటీని ఎన్నుకుంటామని ఆయన అన్నారు. అనంతరం వేముల భిక్షంను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నాగేల్లి వలి, నాగేల్లి రాములు, నాగేల్లి పాండు, నాగేల్లి కృష్ణ, నాగలి నగేష్, కదారి దయాకర్, నాగేల్లి ప్రభాకర్, రాచమల్ల విజయ్, జంపాల భార్గవ్, రాచమల్ల ప్రభాకర్, రాచమల్ల మహేష్, జంపాల మధు, రాచమల్ల వినోద్, నాగేల్లి భాను, ప్రజ్ఞాపురం విగ్నేష్, రాసమల్ల ఉమాపతి, దడిపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు గ్రామపంచాయతీలో జరిగిన అవినీతి అక్రమాలపై నిగ్గు తేల్చాలి

**- బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి**



**ఆత్మకూరు (ఎం),ఏప్రిల్ 20 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం అధ్యక్షులు దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ... ఆత్మకూరు గ్రామపంచాయతీలో జరిగిన అవినీతి అక్రమాలపై నిగ్గు తేల్చేందుకు మా విద్యార్థి నాయకుడు మహమ్మద్ అహ్మద్ సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసుకోవడం జరిగింది దాదాపుగా మూడు నెలలు పూర్తికావస్తున్న నేటికీ గ్రామపంచాయతీకి సంబంధించిన ఎటువంటి వివరాలు ఇవ్వలేదు దీనిపై మొదటి అప్పీలు కూడా చేయడం జరిగింది దానికి కూడా ఇప్పటివరకు ఎటువంటి స్పందన లేదు.

అక్రమాలపై కలెక్టర్ మరియు జిల్లా పంచాయతీ అధికారి కి ఆధారాలతో సహా ఫిర్యాదు చేయడం జరిగింది వాటిపై విచారణ పేరుతో సమయం వృధా చేస్తూ కాలయాపన చేస్తున్నారు. ఎవరిని కాపాడడానికి పంచాయతీ సెక్రెటరీ మరియు మండల పరిషత్ అధికారులు ఈ విధంగా వ్యవహరిస్తున్నారు.మూడు రోజుల్లో అడిగిన వివరాలు ఇవ్వకపోతే కోర్టుకు వెళ్లడానికి కూడా వెనకాడమని హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసి ప్రతివాదులుగా ఎంపీవో, ఎంపీడీవో, పంచాయతి సెక్రటరీలను చేరుస్తామని హెచ్చరిస్తున్న. అదేవిధంగా కొందరు నాయకులు అక్రమాలపై పోరాడుతున్న మా విద్యార్థి నాయకులను అధికార బలంతో బెదిరింపులకు,దాడులకు ప్రయత్నం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని, వెయ్యి మందితో ఆత్మకూరులో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం. ప్రభుత్వ అధికారులు కండువా లేని కాంగ్రెస్ కార్యకర్తలు గా వ్యవహరిస్తున్నారూ. రాబోయే రోజు ల్లో ఇదేవిధమైన నిర్లక్ష్యం కొనసాగితే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలియజేస్తునం. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ మండల అధ్యక్షులు చుంచు నాగరాజు,బీఆర్ఎస్ మండల యువజన అధ్యక్షులు ప్రతి కంఠం. శాంతన్ రాజు, నియోజక వర్గ నాయకులు రాగిరు నర సింహా, నియోజక యువజన వర్గ ప్రధాన కార్యదర్శి మహ్మద్,పట్టణ విద్యార్థి అధ్యక్షులు గడ్డం సతీష్,మండల యువజన నాయకులు పంజల రాజు,పంజల సాయి తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజలు పోలీస్ సేవలు వినియోగించుకోవాలి

- మోటకొండూరు ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్
- ఆదివారం మండల వ్యాప్తంగా ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం
- చాడ గ్రామంలో రోడ్డుకు అడ్డంగా విరిగిపడిన చెట్లు
- తమ సిబ్బంది, స్థానికులతో కలిసి చెట్లను తొలగించిన స్థానిక ఎస్సై ఉపేందర్ యాదవ్





**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య:** మోటకొండూరు మండల ప్రజలు పోలీసుల సేవలు వినియోగించుకోవాలని మండల ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలో ఆదివారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడింది, వర్షానికి పలు గ్రామాలు,పలు రహదారులు జలమయం అయ్యాయి. పలు చోట్ల చెట్లూ విరిగిపడ్డాయి.మండల పరిధిలోనీ చాడ గ్రామంలో రోడ్డు అడ్డంగా బారి చెట్లు విరిగి పడ్డాయి.దీంతో కాసేపు గ్రామంలోకి రాకపోకలకు అంతరాయం కలిగింది. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ వెంటనే తమ సిబ్బందితో సహా ఘటన స్థలానికి చేరుకుని స్థానికుల ,గ్రామస్తుల సహాయంతో రోడ్డుకు అడ్డంగా పడిన చెట్లను తొలగించారు.ఆదివారం చాడ గ్రామంలో బొడ్రాయి పండుగ ఉండడంతో ప్రజలంతా పండగ వాతావరణంలో ఉన్నారు. అకస్మాత్తుగా వర్షం పడడంతో ప్రజల పండగ వాతావరణం అంతా మారిపోయింది.పైగా రోడ్డుకు అడ్డంగా చెట్లు పడడంతో ప్రజలు ఇంకా నిరాశ చెందారు.ఇలాంటి సమయంలో స్థానిక ఎస్సై ఉపేందర్ యాదవ్ స్వయంగా తానే సిబ్బందితో కలిసి వచ్చి విరిగి పడిన చెట్లను తొలగించడం పట్ల గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మట్లాడుతూ మండల ప్రజలు పోలీస్ సేవలు వాడుకోవాలని అన్నారు.

# ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కల్సిన సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం నేతలు



**ఆత్మకూరు (ఎం), ఏప్రిల్ 20 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం 8 వార్షికోత్సవం భువనగిరి పట్టణ కేంద్రంలో ఈ నెల 22 మంగళవారం రోజున నిర్వహిస్తున్న సందర్భంగా మండల కేంద్రానికి విచ్చేసిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం నేతలు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను అందజేసి వార్షికోత్సవ కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు . ఈ సందర్భంగా సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం నేతలు వంగ శ్రీనివాస్, అంబటి రవి కిరణ్ మాట్లాడుతూ గ్రామీణ వైద్యులపై జరుగుతున్న దాడులు, తనిఖీల పేరిట జరుగుతున్న అవమానాలను వారికి వివరించారు . ప్రభుత్వం చొరవ తీసుకుని మమ్ములను కాపాడాల్సిన బాధ్యత మీదే అని పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి విజ్ఞప్తి చేశారు. వారు మాట్లాడుతూ వార్షికోత్సవ కార్యక్రమానికి తప్పకుండా వస్తామని మాట ఇచ్చారు.

గ్రామీణ వైద్యుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యలను పరిష్కారం చేయడానికి నా వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. గ్రామీణ వైద్యులకు మా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉపేందర్ రెడ్డి , పి ఏ సి ఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి , బత్తిని ఉప్పలయ్య గౌడ్ , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వంగ శ్రీనివాస్ , మండల ప్రధాన కార్యదర్శి అంబటి రవి కిరణ్ , మండల ప్రచార కార్యదర్శి మస్కు నరేందర్ , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం నాయకులు తవిటి అచ్చయ్య , శ్రీరాముల అత్రి , కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దాంగుల నరసింహ దంపతులు, ఉప్పల లింగస్వామి





**నారాయణపురం ఏప్రిల్ 20(వార్తా వేదిక సూర్య):** సంస్థాన్ నారాయణపూర్ మండల వెంకంబావితండా గ్రామానికి చెందిన పానుగోతు రాజు నాయక్- వసంత దంపతుల కుమార్తె భూమిక- మోహన్ నాయక్ వివాహం శ్రీ వెంకటేశ్వర గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో వారి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దంగుల నరసింహ దంపతులు & ఉప్పల లింగస్వామి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, గునిగంటి రాజు, ఆంధ్రప్రభ రిపోర్టర్ కొండ శ్రీకాంత్ గౌడ్, నమస్తే తెలంగాణ రిపోర్టర్ పాష, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, యువజన కాంగ్రెస్ కార్యదర్శి కొండ నవీన్ గౌడ్, ఏపూరి బిక్షమయ్య, బన్నీ, మున్న తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణి చేస్తున్న సి.ఎం. రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన వడ్డెర కాలనీవాసులు



**మోత్కూరు, ఏప్రిల్ 20 (వార్తా వేదిక సూర్య):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో భాగంగా దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం హర్షించదగ్గ విషయమని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం లక్ష్మి నర్సింహ్మారెడ్డి , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండెగోని రామచంద్రు గౌడ్ లు అన్నారు. పేదలకు సన్న బియ్యన్ని పేదలకు రేషన్ చౌక దుకాణాల ధ్వారా పంపిణీ చేయడం పట్ల స్థానిక వడ్డెర కాలనీ వాసులు ఆదివారం నాడు ఆ కాలనీలో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు , మందుల సామేల్ లకు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్లుగా పరిపాలించిన బి.ఆర్. ఎస్.ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పు ఊబిలోకి నెట్టివేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఎన్నో సమస్యల ఒడిదడుగుల మధ్య ఆత్మ ధైర్యంతో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. సంక్షేమ పథకాలలో ఒక్కొక్కటిగా ప్రభుత్వం అమలు చేస్తుంటే కొన్ని రాజకీయ పార్టీలు తమ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయడం సమంజసం కాదన్నారు. . ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్న అలాంటి వారిని పార్టీలను నమ్మెదని లక్ష్మీ లక్ష్మీ నర్సింహ్మ రెడ్డి ,రామచంద్రులు అన్నారు. సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్,,పల్లపు సమ్మయ్య,గుండు శ్రీను,కూరెళ్ళ శ్రీరాములు,బందెల రవి, గొలుసుల సోమయ్య, గొలుసుల దుర్గయ్య, అలకుంట్ల రాజు, అలకుంట్ల సమ్మయ్య, పరుశురాములు, కృష్ణయ్య, లక్ష్మీ, నర్సమ్మ మహిళలు పాల్గొన్నారు.






# టీడీపీ జాతీయ అధ్యక్షులు ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

**గట్టుప్పల,ఏప్రిల్ 20 (వార్తా వేదిక సూర్య):** గట్టుప్పల మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలను ఆదివారం టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు గడ్డం కృష్ణయ్య కార్యదర్శి ఎండి.పాషా ఆధ్వర్యంలో కేకు కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ఎండి షరీఫ్, మండల అధ్యక్షులు మొగుదల పార్వతమ్మ, దోమల వెంకన్న, పుప్పలా యాదయ్య, పందుల రాములు, టీడీపీ నాయకులు వేణు గోపాలరెడ్డి, గోస్కొండ వెంకటేశం, సురేపల్లి నర్సింహా,పెదగని రాములు, చింత కాయల రాజు, నర్సింహ, తిమ్మయ్య, నగేష్, తదితరులు పాల్గొన్నారు

# గౌస్ కొండ మాజీ సర్పంచ్‌కు ఘన సన్మానం

**సన్మాన పత్రం బహుకరణ**

**భూదాన్ పోచంపల్లి,ఏప్రిల్ 20 (వార్తా వేదిక సూర్య):** మండలంలోని గౌస్ కొండ గ్రామ మాజీ సర్పంచ్ ఫకీరు లావణ్య దేవేందర్ రెడ్డి దంపతులకు గౌస్ కొండ పోతన రచయిత డాక్టర్ పాండాల మహేశ్వర్ ఆదివారం శాలువాతో ఘనంగా సత్కరించి మేమెంటో సన్మాన పత్రం బహుకరించారు . గ్రామ అభివృద్ధికి సర్పంచిగా సేవలు



అందించారని ఆయన చేసిన సేవలను కొనియాడారు. సర్పంచ్‌గా గోస్కొండ గ్రామానికి లభించడం గ్రామ ప్రజల అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. సేవా దృక్పథం కలిగిన పుణ్య సుకృత వర్ణ్యులు అంటూ చక్కటి సీస మాలిక వృత్తాలలో భావవ్యక్తీకరణ చేశాడు. ఈ కార్యక్రమంలో నాయకులు మన్నె శ్రీనివాసరెడ్డి, మునుకుంట్ల సుమన్, జేజేల మల్లేష్ గౌడ్, భూపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచి మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

**- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మేడి శ్రీనివాస్**

**ఆత్మకూరు (ఎం),ఏప్రిల్ 20 (వార్తా వేదిక సూర్య):** ఆత్మకూరు (ఎం) మండల పరిధిలోని పల్లెర్ల గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మేడి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించి ప్రతి ఒక్కరికి స్వంత గూడు ఉండాలనే మంచి ఉద్దేశ్యంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్న సందర్భంగా పేద వారు ఇండ్లు కట్టుకోవడానికి 5 లక్షలు సరిపోవు కాబట్టి బీసీ, ఎస్సి, ఎస్టీ, మైనార్టీ వాళ్ళకి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డిని, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ని ఆయన విజ్ఞప్తి చేశారు.



## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట

**తేదీ : 20/04/2025, ఆదివారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 47,65,035 /-**

**శ్రీ స్వామి వారికి 2660 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 1,33,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 2,21,700/- |
| కైంకర్యములు | - | 700/- |
| సుప్రభాతం. | - | 27,900/- |
| బ్రేక్ దర్శనం. | - | 4,29,900/- |
| వ్రతాలు | - | 1,76,000/- |
| వాహన పూజలు | - | 21,900/- |
| VIP దర్శనం | - | 8,10,000/- |
| ప్రచారశాఖ | - | 38,000/- |
| పాతగుట్ట | - | 69,730/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 5,63,500/- |
| యాదఋషి నిలయం | - | 2,60,388/- |
| సువర్ణ పుష్పార్చన | - | 85,200/- |
| శివాలయం | - | 7,400/- |
| శాశ్వత పూజలు. | - | 25,000/- |
| పుష్కరిణి | - | 1250 /- |
| ప్రసాదవిక్రయం | - | 17,35,050/- |
| లాకర్స్ | - | 300/- |
| అన్నదానం | - | 51,831/- |
| విమాన గోపురం | - | 1,06,286/- |
| లీజెస్ | - | Nill |
| ఇతరములు | - | Nill |






www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## పాల రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

**వలిగొండ,ఏప్రిల్ 20 (వార్తా వేదిక సూర్య):**
ఈనెల 24వ తేదీన ఆలేరు పట్టణంలో జరుగు పాల రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజ్ గౌడ్ పాల రైతులకు పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని కేర్చిపల్లి మధిర ఈర్లగడ్డ సొసైటీలో రాష్ట్ర సదస్సు కరపత్రాన్ని పాల రైతులతో కలిసి ఆయన విడుదల చేసి మాట్లాడుతూ విజయ డైరీ, మదర్ డైరీ పాల రైతులకు పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రకటించినటువంటి ఇన్సెంటు ఐదు రూపాయలను చెల్లించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. జిల్లావ్యాప్తంగా ఉన్న పాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి కందడి సత్తిరెడ్డి, పాల రైతుల చైర్మన్ కందగట్ల సాయి రెడ్డి, దయ్యాల మల్లేశం, దయ్యాల సత్య రాములు, లోడే యాదయ్య, కళ్లెం కృష్ణారెడ్డి, కందడి నర్సిరెడ్డి, గుండు బాల్ రెడ్డి, దయ్యాల బుచ్చయ్య, ఏనుగు సత్తిరెడ్డి, ఉంగరాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**మోత్కూరు, ఏప్రిల్ 20 (వార్తా వేదిక సూర్య):**
మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో కొండగడప గ్రామానికి చెందిన గోలి పిచ్చమ్మ ఇటీవల ఆకాల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఆమె కుమారుని



బాల్యమిత్రులు పిచ్చమ్మ కుటుంబానికి ఆదివారం నాడు 23,700 ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో బాల్యమిత్రులు తాటిపాముల రాము, మోహనా చార్యులు , నోముల రమేష్ నేత, ,కొమ్ము సంతోష్, దుబ్బాక అశోక్, ఎర్రవెల్లి పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 27న, వరంగల్‌లో జరిగే బి.ఆర్.ఎస్ సభకు అధిక సంఖ్యలో తరలిరావాలి

**మోత్కూరు,ఏప్రిల్ 20 (వార్తా వేదిక సూర్య):**
ఈనెల 27న వరంగల్ లో నిర్వహించనున్న బి.ఆర్.ఎస్ రజతోత్సవ. బహిరంగ సభ కు పార్టీ కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో ప్రజలను అధిక సంఖ్యలో



తరలించే విధంగా కృషి చేయాలని బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షులు పోన్నె బోయిన రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం నాడు మోత్కూరు మండలం అనాజీపూరం బి.ఆర్.ఎస్. గ్రామ శాఖ సమావేశం వల్లందాసు వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమ స్యలపై ఈ సభలో పలు అంశాలు చర్చించనున్నట్లు రమేష్ తెలిపారు. ఈ కార్యక్ర మంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకూబ్ రెడ్డి, సర్పంచుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య, గ్రామ శాఖ నాయకులు, కొల్లూరు శంకర్, నిమ్మల సత్యనారాయణ, సంతోష్ రెడ్డి, నర్సయ్య,, ఉప్పల యాదయ్య, చుక్క కృష్ణ,, వెంకన్న, చంద్రమౌళి, ఫైళ్ల రమేష్ ,చుక్క వాసు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బైక్ డీ యువకుడు మృతి

**మోత్కూరు, ఏప్రిల్ 20 (వార్తా వేదిక సూర్య):**
మోత్కూరు మండలం అనాజిపురం గ్రామంలో ట్రాక్టర్ – బైక్..డీ కొని ఒకరు మృతి చెందిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం నిదానపురం గ్రామానికి చెందిన కాగు గణేష్ అనే యువకుడు తుంగతుర్తి మండలం వెంపటి గ్రామానికి చెందిన తమ స్నేహితుడు పులిగుజ్జ సంపత్ తో కలిసి ఆదివారం నాడు తమ ద్విచక్ర వాహనం టి.ఎస్.05 ఈ.జె. 8506పై హైదరాబాద్ కు వెళ్తున్నారు. ఈ క్రమంలో మోత్కూరు మండలం అనాజీపురం గ్రామం వద్ద రాగానే ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ టి.ఎస్.(30 7321) బైక్‌ను డీ..కొట్టడంతో ప్రమాద సమయంలో తీవ్రగాయాలతో అక్కడికక్కడే గణేష్ (21)



మృతి చెందారు. అతనితోపాటు బైక్ వెనకాల కూర్చున్న సంపత్ కు స్వల్పంగా గాయలయ్యాయని తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ప్రమాదకరమైన ట్రాక్టర్ యాజమని పై చర్యలు తీసుకోవాలని మృతుడు తల్లి పద్మ ఇచ్చిన ఫిర్యాదు కేసు నమోదు చేసి దర్యాప్తు ఎస్.ఐ డి..నాగరాజు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

### చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య

**భూదాన్ పోచంపల్లి,ఏప్రిల్ 20 (వార్తా వేదిక సూర్య):**
ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. మున్సిపల్ పరిధిలోని నారాయణగిరి ,సీతవాణిగూడెం, ముక్తాపూర్, మండలంలోని గౌస్ కొండ, శివారెడ్డి గూడెం, ఇంద్రియాల, వంక మామిడి, ధర్మారెడ్డి పల్లి , గ్రామాలలో పిఎసిఎస్, ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి ప్రభుత్వ మద్దతు పొందాలని కోరారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.

ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, పోచంపల్లి పిఎసిఎస్ చైర్మన్ కందాల భూపాల్ రెడ్డి , వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, జిల్లా నాయకుడు సామ మధుసూదన్ రెడ్డి, ఐకెపి ఏపీఎం నీరజ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవ కుమార్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సుర్వి వెంకటేష్, మర్రి రాజిరెడ్డి, మద్ది అంజిరెడ్డి, కుక్క దానయ్య, నాయకులు గోరంటి శ్రీనివాస్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, నోముల మాధవరెడ్డి, ఫకీరు నర్సిరెడ్డి,ఉప్పునూతల వెంకటేష్, బండారు ప్రకాష్ రెడ్డి, వారాల రామచంద్రారెడ్డి, రాజేష్, బాల్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సమస్యలు పరిష్కరించే రచనలు చేయడమే జర్నలిస్టుల లక్ష్యం...

**ఉత్తమ పురస్కారం అందుకున్న సీనియర్ జర్నలిస్టు ఎన్ ఎన్.చారి ప్రజాబారతి సామాజిక సేవ సంస్థ ఆధ్వర్యంలో సన్మానం.**

**మోత్కూరు,ఏప్రిల్ 20 (వార్తా వేదిక సూర్య):**
ప్రతి నిత్యం ప్రజా సమస్యలతో పాటు, సామాజిక సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం దృష్టికి చేరేలా కథనాలు వ్రాయడమే నిజమైన జర్నలిస్టుల లక్ష్యమని ప్రజా భారతి సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవ సంస్థ అధ్యక్షులు దేవినేని అరవింద రాయుడు అన్నారు. ఆదివారం నాడు. ఇటీవల తెలుగు జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన రెండు తెలుగు రాష్ట్రాల పరిధిలో సామాజిక భద్రత బాధ్యత విభాగంలో ఉత్తమ జర్నలిస్టుగా అవార్డు పొందిన మోత్కూరు ఈనాడు విలేఖరి ఎస్ ఎన్ చారిని మోత్కూరు లోని విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో జరిగిన ఆత్మీయ అభినందన సన్మానం కార్యక్రమం ప్రజాభారతి సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా అరవింద రాయుడు మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలుగా ఉమ్మడి మోత్కూరు ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలలో భాగంగా మానాయ కుంట –గురజాల మూసీ బ్రిడ్జి నిర్మాణం కోసం ఈనాడు ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమం ఫలితంగా బ్రిడ్జి నిర్మాణం జరిగిందంటే ఎస్.ఎన్ కృషి ఫలితమే అన్నారు. జర్నలిజంలో చారి వారి వృత్తి నిబద్ధతకు తార్కాణమని అన్నారు. అదే విధంగా అనేక ప్రజా సమస్యలు ప్రధానంగా గ్రామీణ




సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కా రాన్ని కృషిచేసిన ఎస్.ఎన్. చారికి ఈ అవార్డు వరించడం జర్నలిస్టులందరికీ గర్వకారణమని అన్నారు.

కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి గుమ్మడిల్లి వెంకన్న ,పూర్వ అధ్యక్షులు టి.మనోహరాచారి, టి. ఉప్పలయ్య, పూర్వ ప్రధాన కార్యదర్శి కాంభోజు మహేందర్ ,, కోశాధికారి గాదె వెంకటేశ్వర్లు ,ఉపాధ్యక్షులు వారాల యాదగిరి,, మోత్కూరు సుజాత, ,బయ్యని రాజు,, ఈ రాంప్రసాద్, దర్శనం వెంకన్న ,,కూరెళ్ల యాకస్వామి ,ఆవుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి జన్మదిన వేడుకలు

**రామన్నపేట,ఏప్రిల్ 20 (వార్తా వేదిక సూర్య):**
రామన్నపేట మండలంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జన్మదినం సందర్భంగా పట్టణ కేంద్రంలోని సుభాష్ సెంటర్ వద్ద బాణాసంచా కాల్చి



స్వీట్ల పంపిణీ చేసి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీపీ నీల దయాకర్ ,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లు బందెల రాములు, కంభంపాటి శ్రీనివాస్, మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, వేమవరం సుధీర్ బాబు, పున్న వెంకటేశం, మాజీ సర్పంచులు రేఖ యాదయ్య, జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం,బదుల రమేష్, అంతటి రమేష్, ముక్కామల దుర్గయ్య ,ఎస్కే చాంద్, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, నాయకులు కూనూరు ముత్తయ్య, జంగిలి నరసింహ, కోళ్ల కిషన్, మిర్యాల మల్లేశం, లవణం రాము ,బాలగోని శివ, ఎండి అజాజ్, గోదాస్ ప్రవీణ్, బండ శ్రీనివాస్ రెడ్డి, గంగుల రాఘవరెడ్డి, గుండు రమేష్, ముక్కాబుల నరేందర్, బోయపల్లి నాగరాజు, నకరికంటి కుమార్, ఆవుల శ్రీధర్ ,జాల అమరేందర్ రెడ్డి, ఎడ్ల రామచంద్రారెడ్డి ,నీల దామోదర్, బొడ్డుపల్లి రాజు, కన్నెబోయిన వెంకటేష్, నల్ల సైదులు ,రేమదాల వెంకటేష్, కదారి శివఎడ్ల, సురేష్, ఎండి మోసబ్ ,బాసాని రాజు, మోటి రవీందర్ ,నర్రా విజయ, కల్లూరి నరేష్, మేడి కృష్ణ, కళ్లెం స్వామి, కర్రెశ్రీను, కుక్కుసాయి ,గట్టు నరేష్, మల్లయ్య, శ్రీను ,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## రాశి సీడ్స్ పత్తి పంటపై సమృద్ధి సదస్సు

**మునుగోడు, ఏప్రిల్ 20 (వార్తా వేదిక సూర్య):** రాశి సీడ్స్ వారి పత్తి పంట పై రైతు సమృద్ధి సదస్సును ఆదివారం మండల కేంద్రంలోని సత్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాశి కంపెనీ రీజినల్ మేనేజర్ ప్రదీప్ కుమార్,టి ఎస్ ఎం రోహిత్ పాల్గొని మాట్లాడారు. పత్తి పంటలను ఆశించే చీడపీడలు తెగుళ్లపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం రాశి సీడ్స్‌లో కొత్త రకమైన రాశి స్విఫ్ట్ హైబ్రిడ్ సీడ్స్‌ను రైతుల సమక్షంలో ఆవిష్కరించారు. గత సంవత్సరం రాశి స్విఫ్ట్ పండించి అధిక దిగుబడులు పొందిన రైతులను సన్మానించి ప్రశంస పత్రాలు అందించారు. ఈ సందర్భంగా రైతులు కొంక శ్రీనివాస్, నెల్లికంటి రాఘవేంద్ర,భూపతిరెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ రాశి స్విఫ్ట్ విత్తనాల వల్ల పంట తొందరగా చేతికొచ్చి రెండవ పంట వేయడానికి అనుకూలంగా ఉందని అన్నారు. ఎకరాకి 15 నుండి 18 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందని గుడ్డి పత్తి లేని పంట పొందామని పేర్కొన్నారు. రాశి స్విఫ్ట్ విత్తనం రసం పీల్చే పురుగులను తట్టుకొని పత్తి ఏరడానికి సులువుగా ఉందని పెట్టుబడి ఖర్చు బాగా తగ్గిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది రైతులు, కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, నవీన్, భూపాల్, శ్యాంసుందర్,రమేష్, డిస్ట్రిబ్యూటర్స్ అన్నదాత పోలగోని స్వామి,బిందు ట్రేడర్స్ వడ్డెంపూడి శ్రీనివాసరావు, డీలర్స్ తదితరులు పాల్గొన్నారు.



## పొడిచేడులో గుర్తుతెలియని మృతదేహం

**మోత్కూరు,ఏప్రిల్ 20 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మండలం పొడిచేడు గ్రామంలోని. బస్టాండ్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం వెలుగు చూసింది. మృతదేహాన్ని చూసి గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందు కున్న పోలీసులు సంఘటన సంఘటనానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. ప్రాథమిక దర్యాప్తులో మృతుడు రాజన్న సిరిసిల్ల పోనరావు మండలం మామిడిపల్లి కి చెందిన సుదర్శన్ రెడ్డి ( 52 )గా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. పొడిచేడు గ్రామస్తులు తెలిపిన ప్రకారం శనివారం రాత్రి నార్కెట్‌పల్లి నుంచి మోత్కూరు కు వచ్చే బస్సులో వచ్చిన ఆయన పొడిచేడు వద్ద దిగి రాత్రి సమయంలో బస్టాండ్ షెల్టర్ వద్దే గడిపినట్లు తెలిపారు. తనను కుటుంబ సభ్యులు పట్టించుకోకుండా వదిలేశారని... తను తార్నాక చెందిన వాడిని స్థానికులతో మృతుడు పేర్కొనట్లు తెలిసింది. మృతుడికి సుదర్శన్ రెడ్డి భార్య ఇద్దరు పిల్లల ఉన్నారు. సుదర్శన్ రెడ్డి మృతి పైఇంకా ఏలాంటి. పిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## పద్మశాలి సేవా రత్న అవార్డు అందుకున్న మోత్కూరు వాసి పోచం కన్నయ్య

**మోత్కూరు ఏప్రిల్ 20( వార్త వేదిక సూర్య):**
మోత్కూరు మున్సిపాలిటీకి చెందిన పద్మశాలి ముద్దుబిడ్డ, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోచం కన్నయ్యకు ఆదివారం నాడు హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ సర్వీసెస్ ఆధ్వర్యంలో పద్మశాలి సేవారత్న అవార్డు ఉప్పల శ్రీనివాస్ ఇంటర్నేషనల్



వైశ్య ఫెడరేషన్ చైర్మన్ గారి చేతుల మీదుగా అందుకున్నారు

అవార్డు అందుకున్న పోచం కన్నయ్య విలేకరులతో మాట్లాడుతూ పద్మశాలి సమస్యలపై అనేక పోరాటాలు చేయడంతో తనకు అవార్డు లభించిందని అన్నారు. అవార్డు మరింత బాధ్యతగా స్వీకరించి రాష్ట్రంలో ఎదుర్కొంటున్న పద్మశాలీల సమస్యలపై ఉద్యమాలు ఉదృతం చేస్తామని అన్నారు. అవార్డు కు సహకరించిన జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు పాశి కంటి శ్రీనివాస్, పోచం బిక్షపతిలకు కన్నయ్య కృతజ్ఞతలు తెలిపారు.



## అగ్నిప్రమాదాలు సంభవిస్తే 101 సమాచారం ఇవ్వాలి

**అగ్నిమాపక వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో అమరులను స్మరించుకుంటూ అగ్ని మాపక కేంద్రం కార్యాలయం ముందు ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక అధికారులు.**

**మోత్కూరు ఏప్రిల్ 20 (వార్త వేదిక సూర్య):** ఈనెల 14 నుంచి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాల భాగంగా స్థానిక అగ్నిమాపక కేంద్రం కార్యాలయం వద్ద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై భీముడు నాయక్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు సంభవిస్తే ఏలా జాగ్రత్తలు పాటించాలలో ప్రజలకు తమ పరికరాలను చూపిస్తూ పలు సూచనలు చేశారు. అగ్ని ప్రమాదాలు సంబంధించి మంటలు అదుపులోకి రాకుంటే తమ 101 కాల్ చేసి సమాచారం ఇ వ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ రామచంద్రం, జి వెంకటేశ్వర్లు, సి.హెచ్. జితేందర్, బి అమరేందర్ రెడ్డి, బి రవీందర్ నాయక్, కే నారాయణ, సి.హెచ్. ప్రభుజ్యోతి, సి.హెచ్ .నవీన్, జె అంజయ్య, అర్వపల్లి, ఎం.డి .సిద్ధిక్, ఎం. మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## మోత్కూరు ఘనంగా ఈస్టర్ పండుగ వేడుకలు

**మోత్కూరు, ఏప్రిల్ 20 (వార్తా వేదిక సూర్య):**
మోత్కూరు పట్టణంలోని ఈస్టర్. పండుగను స్థానిక ఫుల్ గస్పల్ చర్చిలో




యేసుక్రీస్తు భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ వై.ఎస్.ఆషీర్ గోత్రిక్ పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY









## శేఖర్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన రవన్న...

**నాంపల్లి,ఏప్రిల్ 20 (వార్తా వేదిక సూర్య):** నాంపల్లి మండల పరిధిలోని వడ్డపల్లి గ్రామానికి చెందిన వట్టికోటి శేఖర్ ప్రమాదవశాత్తు లారీనీ వెనకనుండి ఢీకొని గత కొద్ది రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకున్న నాంపల్లి మండల మాజీ రైతు బంధు సమితి అధ్యక్షుడు ఏడుదోడ్ల రవీందర్ రెడ్డి గారు వారి కుటుంబ సభ్యులను పరమర్శించి పదివేల(10,000)రూపాయల ఆర్థిక సహాయం అందించారు. వీరితో పాటు వడ్డపల్లి మాజీ సర్పంచ్ బుషిపక నాగేష్ లీలప్రియ, వట్టికోటి సుధాకర్,మునుగోడు జాగృతి నాయకులు వట్టికోటి నర్సింహా,సత్తయ్య, పాండు,వెంకటయ్య, గొల్లకొండ యాదయ్య, బిఆర్ఎస్ నాయకులు మాజి సర్పంచ్, గ్రామ శాఖ అధ్యక్షుడు జెట్టబోయిన శ్రీశైలం, వట్టికోటి నరేష్(గౌరారం)తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రవన్న..

**నాంపల్లి,ఏప్రిల్ 20 (వార్తా వేదిక సూర్య):** నాంపల్లి మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామనికి చెందిన దండిగ యాదయ్య -వెంకటమ్మ గార్ల కుమారుడు హరికృష్ణ



-అనూష(లావణ్య) వివాహనికి నాంపల్లి మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి గారు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట మారగోని యాదయ్య తదితరులు ఉన్నారు.

## తాగి వాహనం నడిపితే జైలుకే.

### నల్గొండ వన్ టౌన్ సీఐ ఏమి రెడ్డి రాజా శేఖర్ రెడ్డి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 20 (వార్తా వేదిక సూర్య):** జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఆదేశానుసారం నల్గొండ డిఎస్పీ కె. శివరాం రెడ్డి సూచనల మేరకు, రోడ్ ప్రమాదాల నివారణ కై మిషన్ త్రిబుల్ ఆర్. కార్యక్రమంలో భాగంగా, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహన తనిఖీలు నిర్వహించి సరైన డాక్యుమెంట్స్ లేని, తాగి వాహనాలు నడుపుతున్న వారిని, అదేవిధంగా మైనర్ డ్రైవింగ్ చేసిన వారిని పట్టుబడి చేసి కేసులు నమోదు



చేయడం జరిగింది. అలాగే వాహనములు సీజ్ చేయడం జరిగింది. ఇక నుండి రోడ్ ప్రమాదాలను అరికట్టుట లో బాగంగా, రెగ్యులర్‌గా వాహనాల తనిఖీలు నిర్వహిస్తామని, తాగి వాహనాన్ని నడిపితే ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించేది లేదని, అలాగే తల్లిదండ్రులు మైనర్లకు వాహనం ఇవ్వవద్దని, కొత్త చట్టాలు కఠినంగా ఉన్నాయని, వాటిపై అవగాహన కలిగి ఉండాలని, వాహనానికి సంబంధించిన అన్నీ పత్రాలను వాహనాలు నడిపే సమయంలో వెంట ఉంచుకోవాలని, రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని వారికి కౌన్సిలింగ్ చేయడం జరిగింది.ఇట్టి వాహనాల తనిఖీలో సరైన పత్రాలు లేని 35 వాహనాలకు చలాన్లు విధించడం, అదేవిధంగా 18 వాహనాలను సీజ్ చేయడం, తాగి వాహనాలు నడుపుతున్న ముగ్గురు వ్యక్తులపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదుచేయడం, మరియు మాడిఫై చేసిన సైలెన్సర్ తో తిరుగుతూ జనాలకు అసౌకర్యం కలిగిస్తున్న ఒక రాయల్ ఎన్ఫీల్డ్ వాహనాన్ని సీజ్ చేయడం జరిగినది. ఇట్టి వాహనాల తనిఖీలో నల్గొండ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏమిరెడ్డి రాజాశేఖర్ రెడ్డి , ఎస్ ఐ ఎన్ సందీప్ రెడ్డి మరియు నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

**నల్లగొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 20 (వార్తా వేదిక సూర్య):** నల్లగొండ జిల్లా నార్కెట్ పల్లి మండల కేంద్రంలోని నల్గొండ చౌరస్తాలో ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గ నాయకులు రుద్రవరం యాదగిరి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో ముందు విజన్ ఉన్న నాయకుడు, విజనరీ లీడర్ ,తెలుగు రాష్ట్రాలను ఎంతో అభివృద్ధి పథంలో తీసుకెళ్లినటువంటి వ్యక్తి గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఆయన పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాలు గర్వించదగ్గ వ్యక్తి ప్రపంచంలోనే తన తన ప్రతిభతో టెక్నాలజీని ముందుకు తీసుకెళ్ళినటువంటి వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ పార్లమెంట్ నాయకులు చింత లక్ష్మణ్ నార్కట్ పల్లి మండల మాజీ అధ్యక్షులు బంధారపు శివ, మాజీ ప్రధాన కార్యదర్శి చింతరాజు, జిల్లా మాజీ కార్యదర్శి లింగాల యాదయ్య ,జిల్లా సీనియర్ నాయకులు చెన్నారపు సత్తయ్య, చిట్యాల మండల అధ్యక్షులు కొంపెల్లి అశోక్, మేడి లింగయ్య మురళి తదితర నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

## ప్రపంచం గర్వించదగిన నాయకుడు చంద్రబాబు నాయుడు.: ఆయన సారథ్యంలో పనిచేయడం మన అదృష్టం.. ఎమ్మెల్యే అమిలినేని

**కళ్యాణదుర్గం,ఏప్రిల్ 20 (వార్తా వేదిక సూర్య):** ప్రపంచంలో శక్తివంతమైన, అత్యంత ఉన్నతమైన ఆలోచనలతో అభివృద్ధికి బాటలు వేసి అట్టడుగున ఉన్న ప్రజలకు అభివృద్ధి పలాలు అందించి దేశంలోనే రాష్ట్రం ఉన్నత స్థానానికి తీసుకెళ్లగలిగిన నాయకుడు, విజనరి లీడర్, మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అలాంటి వ్యక్తి సారథ్యంలో మనం అందరం పనిచేస్తుండటం మన అదృష్టమని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. ఎమ్మెల్యే కార్యాలయం ప్రజావేదికలో మన రాష్ట్ర అభివృద్ధి ప్రధాత, దార్శనీకుడు, నిరంతర శ్రామికుడు మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆధ్వర్యంలో టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకుల సమక్షంలో 75 కిలోల కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇచ్చిన హామీల అమలు ఎలా చేయాలి వాటికి నిధులు ఎలా తీసుకురావాలి అని ఆలోచించి నేడు ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నారు. కేంద్ర ప్రభుత్వం మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కూడా మన రాష్ట్రం అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తున్నారు.. ఇక ఆనాడు ఎన్టీఆర్ ముఖ్యమంత్రి పదవి నుంచి దించడానికి ప్రధాన కారణం కేవలం లక్షిపార్వతి చేస్తున్న అన్యాయాలతో విసిగిపోయిన అప్పటి నాయకులు చంద్రబాబు నాయుడు మాట్లాడి ఎన్టీఆర్ దించి ఆయన ముఖ్యమంత్రిగా పదవి చేపట్టి ఎన్ని ఇబ్బందులు, ఎన్ని అవమానాలు జరిగినా కూడా ఎక్కడా బేధారకుండా పార్టీని కాపాడుకుంటూ, పార్టీ నాయకులు, కార్యకర్తలను కాపాడుతూ నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు.. ఇప్పటికే రాష్ట్రం అభివృద్ధికి



అనేక రకాల నిధులు వచ్చాయని త్వరలోనే మన రాజధాని అమరావతిలో తిరిగి పనులు ప్రారంభించేందుకు మన ప్రధానమంత్రి వస్తున్నారని తెలిపారు.. మన బీటీపీ కూడా నీళ్లు రావాలంటే మన జిల్లాకు అదనంగా నీళ్లు రావాల్సి ఉందని, ఇప్పటికే శ్రీశైలం దగ్గర మాల్యాల నుంచి హంద్రీనీవా కాలువ వెడల్పు చేయడం జరుగుతోందని అది పూర్తయితే మనకు నీళ్లు అదనంగా వస్తాయని అప్పుడు మన బీటీపీకి కూడా నీళ్లు ఎక్కువగా తీసుకునే వీలుంటుందన్నారు.. రైతులకు పరిహారం అందించి కాలువ పనులు పూర్తి చేస్తాం.. నన్ను నమ్మి ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చిన చంద్రబాబు నాయుడు ఎక్కడా చెడ్డపేరు తీసుకురాకుండా అభివృద్ధి చేసి ప్రజల మన్ననలను పందుతానన్నారు.. జగన్మోహన్ రెడ్డి ఇంకా అధికారంలోకి రాడని, తప్పకుండా రాష్ట్రం వదిలి పోవాల్సిందేనని, అందుకు మనం మన ముఖ్యమంత్రి అండగా నిలిచి మరింత ఆయనకు ఉత్సాహం ఇద్దామని తెలిపారు.

రాష్ట్రం అప్పుల్లో ఉన్నా, ప్రభుత్వ ఉద్యోగులకు 35 వేల కోట్లు ఇవ్వడం, రానున్న రోజుల్లో మరో 20 వేల కోట్లు చెల్లించాల్సి ఉందని, వారి ఖాతాల్లో ఉన్న పీఎఫ్ సొమ్ములను మోసకారి జగన్ కాజేశారు.. సూపర్ సిక్స్ పథకాలు ఇప్పటికి రెండు అమలు చేశారు, ఈ ఆర్థిక సంవత్సరానికి మరి కొన్ని అమలు చేయనున్నారు.. సూపర్ సిక్స్ పథకంలో భాగంగా ఇంటింటికి మంచినీటి కుళాయి పథకం కూడా అమలు కానుంది.. మొన్నటి రోజు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో డీఎమ్ ఎఫ్ ఫండ్ ను కూడా మన ప్రాంతానికి ఇవ్వమని కోరాం అందుకు సానుకూలంగా స్పందించారు. పీఎమ్ గీవై కింద 29 రోడ్లు మంజూరయ్యాయి.. ఇంచార్జ్ మంత్రి భరత్ బీటీపీ గురించి వినతిపత్రం ఇస్తే మన జిల్లా ఎమ్మెల్యే లు కూడా బీటీపీ ముందు చేయండి అని చెప్పడం ఈ ప్రాంత అవసరం అందరికి తెలుసు.. మన ప్రాంతానికి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ తీసుకువచ్చి ఈ ప్రాంతంలో పంచాయతి రహదారులు నిర్మించుకుందామని, ఇక ఎవ్వరు కూడా తాగి వాహనాలు నడపరాదనీ, ఎక్కడైనా ప్రమాదాలు జరిగిన వెంటనే పార్టీ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని కోరారు.. మన నిరుద్యోగుల కల నేటితో నీరివేరిందని ఎన్నికల నాటి హామీ ఇప్పటికే నోటిఫికెషన్ జారీ చేశారని వచ్చే అకాడమీక్ నాటికి కొత్తగా ఉపాధ్యాయులు వారి పోస్టుల్లో ఉంటారని తెలిపారు..

కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# దోపిడి రహిత సమాజ నిర్మాణమే సిపిఎం లక్ష్యం...

- **వివిధ కారణాలతో పార్టీ వీడిన వారంతా తిరిగి సిపిఎం లోకి రావాలి.**
- **యర్రయ్య -లింగమ్మల స్మారక స్తూపం ఆవిష్కరణ సభలో జూలకంటి పిలుపు.**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 20 (వార్తా వేదిక సూర్య):**
నిత్యం పేదల హక్కుల కోసం ఉద్యమాలు నిర్వహించిన సిపిఎం నల్గొండ డివిజన్ నాయకులు కాజీరామారం మాజీ సర్పంచ్ కామ్రేడ్ రుద్రాక్ష యర్రయ్య చూపిన దోపిడీ రహిత సమాజ నిర్మాణం కోసం వివిధ కారణాలతో పార్టీ వీడిన వారంతా తిరిగి కలిసి రావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు

ఆదివారం పట్టణంలోని 3వ వార్డు ఎస్టి కాలనీ రైతు వేదిక దగ్గర మాజీ సర్పంచ్ కామ్రేడ్ రుద్రాక్ష యర్రయ్య- లింగమ్మ ల స్మారక స్థూపాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఒక కమ్యూనిస్టు పార్టీ మాత్రమే ప్రజల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తుందని అన్నారు. ఒక విధానం లేకుండా పూటకో పార్టీ మారి భూస్వాములకు , కార్పొరేట్లకు వంత పాడుతున్న కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ పార్టీలను ప్రజలు తిరస్కరించాలని, ఓట్లను నోట్ల ద్వారా కొనాలని దుర్బుద్ధి కలిగిన వారికి ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. గిరిజన నిరుపేద కుటుంబంలో పుట్టిన కామ్రేడ్ రుద్రాక్షి యర్రయ్య కమ్యూనిస్టుగా ప్రజలలో నిరంతరం



పనిచేసిన నాయకుడని కొనియాడారు. సర్పంచిగా గ్రామంలో రోడ్లు మంచినీరు తదితర సౌకర్యాల కోసం పేదలకు ఇండ్ల స్థలాలు, బంచరాయి భూములకు పట్టాలు ఇప్పించడం జరిగిందని కొనియాడారు. సిపిఎం డివిజన్ నాయకుడిగా వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం గ్రామంలో సిపిఎం నిర్మాణానికి ఎంతగానో కృషి చేశారని అన్నారు. ఓర్వలేని నరహంతక గుండాలు 1991లో ఇంటి మీద దాడి చేసి బాంబులు వేసి చంపారని అన్నారు. వారి ఆశయం దోపిడీ లేని సమసమాజ నిర్మాణమే లక్ష్యంగా పనిచేశాడని దానికోసం వివిధ కారణాలతో పార్టీని వీడిన వారందరూ తిరిగి సిపిఎం చేరి ప్రజా ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ పేదల సమస్యలను పక్కనపెట్టి కార్పొరేట్లకు వంత పాడుతున్న ఈ పాలక పార్టీల విధానాల వలన నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని అన్నారు. కులం మతం ప్రాంతం పేర్లతో ప్రజల మధ్య చీలికలు తీసుకువచ్చి తమ పబ్బం కడుక్కుంటున్నాయని అన్నారు. కామ్రేడ్ రుద్రాక్షి యర్రయ్య చూపిన మార్గంలో కూలి భూమి పోరాటాల్లో పాల్గొనడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు.

పానగల్లు కత్వ నుండి రామారం వరకు ఉన్న రోడ్డుకు రుద్రాక్ష యర్రయ్య మార్గం అని నామకరణం చేయాలని , 3వ వార్డు ఎస్టీ కాలనీ కి రుద్రాక్ష యర్రయ్య నగర్ గా పేరు మార్చాలని అన్ని పార్టీల నాయకులంతా ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది .

సిపిఎం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, పాలడుగు నాగార్జున, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, నన్నూరి వెంకటరమణారెడ్డి, చింతపల్లి బయన్న, నలగొండ, తిప్పర్తి మండల కార్యదర్శి లు నలపరాజు సైదులు, మన్నెం బిక్షం , మాజీ జెడ్పీటీసీ పాలకూరి పద్మ, మాజీ సర్పంచ్ షబ్బీర్ బాబా, పట్టణ, మండల కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, భీమగాని గణేష్, కోట్ల అశోక్ రెడ్డి , గుండాల నరేష్, బొల్లు రవీందర్ ఉప్పల గోపాల్ ఆకిటి లింగయ్య పోకల శశిధర్ కోట సైదులు, కుటుంబ సభ్యులు శాఖ కార్యదర్శి రుద్రాక్షి రామచంద్రయ్య, జ్యోతిబస్, యాదయ్య, దుర్గయ్య, వెంకయ్య, తిలక్, శేఖర్, నకరేకంటి జానయ్య, సైదులు బూర జానయ్య, పేరం రామస్వామి, దండెంపల్లి సైదులు, కళాకారులు నకరేకంటి సైదులు, పాటల గోపి, సల్వాది సైదులు, దొనకొండ రవికుమార్, రామారం, తానేదారుపల్లి, అల్లిగూడెం, ఎస్టీ కాలనీ, శేషమ్మ గూడెం, సందనపల్లి గ్రామాలకు చెందిన పార్టీ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం వల్ల రైతులకు బహుళ ప్రయోజనాలు

### - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.

**నల్లగొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 20 (వార్తా వేదిక సూర్య):** భూ భారతి చట్టం వల్ల రైతులకు బహుళ ప్రయోజనాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. భూ భారతిపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా ఆదివారం ఆమె నల్గొండ జిల్లా, నల్గొండ మండలం, దోమలపల్లి రైతు వేదికలో నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై రైతులకు తెలంగాణ భూ భారతి (భూమి హక్కుల చట్టం -2025) పై అవగాహన కల్పించారు.

ధరణిలో ఎలాంటి సవరణలు చేసేందుకు అవకాశం ఉండేది కాదని,భూ భారతి లో రికార్డులను అప్ డేట్ చేసే అవకాశం ఉందన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించిన మీదటే భూములు రిజిస్ట్రేషన్ చేసే అవకాశం భూ భారతిలో ఉందని తెలిపారు. ధరణిలో అనుభవదారు కాలం లేదని, భూ భారతిలో అనుభవదారుకు ప్రాధాన్యత ఉంటుందని ,మొఖా మీద ఉంటే పట్టా అమలవుతుందని,భూ భారతిలో భూములకు సంబంధించిన వివరాలన్నీ ఆన్లైన్లో నమోదు చేయబడతాయని, ఈ వివరాలన్నీ అన్ని శాఖలకు పంపించడం జరుగుతుందని ,ఎవరైనా ఈ వివరాలను చూసుకోవచ్చని, వీటిని సవరించే అధికారం ఆన్లైన్ లో ఉండదని, కేవలం సంబంధిత అధికారులకు మాత్రమే ఉంటుందని తెలిపారు .ఆధార్ లాగే భూములకు భూదార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని, రుణాలు కావాలంటే రైతు ఎలాంటి కాగితాలు సమర్పించాల్సిన అవసరం లేదని, ఆన్లైన్లో ఉన్న భూముల వివరాలు ఆధారంగా రైతుకు రుణం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ధరణిలో లేని అప్పీల్ అవకాశం భూ భారతి లో ఉందని ఆమె వెల్లడించారు. మ్యుటేషన్లు ఆటోమేటిక్ గా జరుగుతాయని, మ్యుటేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో చేయడం జరుగుతుందని, ఒకవేళ 30 రోజుల్లో కాకపోతే, 31వ రోజు ఆటోమేటిక్‌గా మ్యుటేషన్ అవుతుందన్నారు. మ్యుటేషన్,రిజిస్ట్రేషన్లు తప్పుగా చేసినట్లయితే సంబంధిత



అధికారిపై చర్య తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ధరణి ఉన్న సమయంలో రిజిస్ట్రేషన్లు సవరణలు చేసే అధికారం లేదని ,ఇప్పుడు జిల్లా స్థాయిలోనే సవరణలు చేసే అధికారం ఉందని ఆమె తెలిపారు.

శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ధరణిని తీసివేసి ధరణి స్థానంలో కొత్త చట్టం తెస్తామని చెప్పడం జరిగిందని, వాగ్దానం మేరకు భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని అన్నారు. రైతులకు ధరణిలో లేని ఎన్నో వెసులుబాటులన్నీ భూ భారతి చట్టం

కల్పిస్తుందని, ఇందులో అప్పీల్ అవకాశం ఉందని ,గతంలో భూముల సమస్యల పరిష్కారానికి కార్యాలయాల చుట్టూ రైతులు తిరిగే వారిని, ఇప్పుడు ఆ అవసరం లేదని తెలిపారు. భూ భారతి ద్వారా అసైన్ భూములు ,పిఓటి భూములు ,సాదా బైనమా వంటి అన్నింటికీ పరిష్కారం దొరుకుతుందని అన్నారు. తమ ప్రభుత్వం భూ భారతి వంటి ప్రతిష్టాత్మక చట్టంతో పాటు, 6 గ్యారంటీలను



అమలు చేస్తున్నదని, సన్నబియ్యాన్ని ఇస్తున్నదని చెప్పారు. అంతేకాక బైపాస్ రోడ్డు, డబుల్ రోడ్లు, ఇందిరమ్మ ఇండ్లు కులగణన, ఎస్సీ వర్గీకరణ వంటి సంక్షేమ పథకాలన్నింటిని, వాగ్దానాలన్నింటిని సంవత్సరంలో పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.

ఆర్డిఓ అశోక్ రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, వైస్ చైర్మన్ వెంకన్న, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, గుమ్మల మోహన్ రెడ్డి తదితరులు మాట్లాడారు.

# కులాంతర వివాహితులకు రక్షణ చట్టం చేయాలి

### కెవిపిఎస్ ఆధ్వర్యంలో కులాంతర దండల పెళ్లి.

### పాలడుగు నాగార్జున
### కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిడిమాండ్.

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20 (వార్తా వేదిక సూర్య):** సమాజంలో నానాటికి పెరిగిపోతున్న కులాంతర వివాహితులకు రక్షణ కల్పించుటకై ప్రభుత్వాలు కులాంతర వివాహితుల రక్షణ చట్టాన్ని చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున సామాజిక ప్రజా సంఘాల నాయకులు మానుపాటి భిక్షమయ్య,పందుల సైదులు, వెంకట రమణారెడ్డి, షరీఫ్ లు కోరారు. నల్లగొండలోని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యాలయంలో ప్రేమించి వివాహం చేసుకోవడానికి ఆటంకం సృష్టించడం వలన సంఘ కార్యాలయానికి వచ్చిన శాలిగౌరారం మండలం మాదారం గ్రామానికి చెందిన యాదవ కులానికి చెందిన శంకర్ బెస్త కులానికి చెందిన దీప్తిల కులాంతర ప్రేమికుల జంటకు ఆదర్శ



వివాహం దండలు మార్చి దండల పెళ్లి చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ రాష్ట్రంలో కులాంతర వివాహితులపై తీవ్రమైన దాడులు జరుగుతున్నాయని ప్రణయ్, మాలబంటి,మల్లేశ్వరి, లాంటి వారిపై దాడులు జరిపే హత్యలు చేసిన సంఘటనలు చూస్తున్నామని వీరికి ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని డిమాండ్ చేశారు. హత్యగా వించబడిన కుటుంబాలను ప్రభుత్వాలు ఆదుకోవాలని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కులావివక్ష వ్యతిరేక పోరాట సంఘం కులాంతర వివాహితులకు రక్షణగా నిలుస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్, బొల్లు రవీందర్, షరీఫ్, శ్రీనయ్య, రమేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by POLOJU SRINIVASACHARY ,and Printed at SURYA DIGITAL PRINTERS, H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality,Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. Editor: POLOJU SRINIVASACHARY. RNI. Title-Code:- TELTEL12333, Cell:9985389183. Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com